


వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 05, మార్చి 2026 16 పేజీలు


# సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం

ములుగు

జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త : సచివాలయంలో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క ఆధ్వర్యంలో ములుగు జిల్లా పరిధిలో కొనసాగుతున్న ఇరిగేషన్ ప్రాజెక్టులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. సమావేశానికి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ములుగు కలెక్టర్ టి.ఎస్. దివాకర్, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు హా జరయ్యారు.ములుగు జిల్లాలో సాగునీటి పనుల పురోగతి, పెండింగ్ అంశాలు, భూ సేకరణ సమస్యలపై విస్తృతంగా చర్చించారు. జిల్లాలో 1,10,632 ఎకరాల ఆయకట్టు లక్ష్యంగా అమలులో ఉన్న ప్రాజెక్టుల స్థితిగతులను అధికారులు మంత్రులకు వివరించారు.

2 లో..

## మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి

**ప్రాజెక్టులపై సమీక్ష**

దేవాదుల, ఎస్సారెస్పీ స్టేజ్-I, రామప్ప-పాకాల లిఫ్ట్ ఇరిగేషన్, సమ్మక్క సారలమ్మ ప్రాజెక్టు, పోట్లాపూర్ ఎత్తిపోతల, పాలేం వాగు, మోడికుంట వాగు, ఫ్లడ్ బ్యాంకులు తదితర పనుల పురోగతిపై మంత్రులు సమీక్షించారు. భూ సేకరణకు సంబంధించి 15 రోజుల్లో అంచనాలు, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. అవసరమైన అనుమతులు త్వరితగతిన మంజూరు చేసి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం వెంటనే చెల్లించి పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

**రైతులకు అండగా ప్రభుత్వం**

భూములు కోల్పోయే రైతులకు అమోదయోగ్యమైన మంచి ప్యాకేజీ అందించి అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రులు స్పష్టం చేశారు. అవసరమైతే స్వయంగా రైతుల వద్దకు వెళ్లి భూ సేకరణ ప్రక్రియ చేపడతామని తెలిపారు. గత ప్రభుత్వం భూ సేకరణ, పరిహారం అంశాల్లో నిరక్ష ్యంగా వ్యవహరించిందని విమర్శిస్తూ,

రైతులకు అండగా ప్రజా ప్రభుత్వమన్న మంత్రి పొంగులేటి

రెండో పంటకు సాగునీరు లక్ష్యం : మంత్రి సీతక్క

భూ సేకరణ వేగవంతం చేసి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రుల నిర్ణయం

15 రోజుల్లో అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకి మంత్రుల ఆదేశాలు



2 లో..



## మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగుబాటు..?

ములుగు క్రైం, ప్రభాతవార్త:

దేశంలో నక్సలైట్ల ఏరివేత కార్యక్రమంలో భాగంగా 2024 జనవరి 1న ప్రారంభమైన ఆపరేషన్ కగార్ రెండు సంవత్సరాల కాలంలో 16రాష్ట్రాలు 200పైచిలుకు జిల్లాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న మావోయిస్టు పార్టీ దాని అనుబంధ సంఘాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భద్రత బలగాలు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో ఊహించనిరీతిలో దండకారణ్యాలను చుట్టుముట్టి జల్లెడ పట్టడంతో అతలాకుతలమైన మావోయి స్టులు ఎదురుకాల్పుల్లో వందల సంఖ్యలో మృతి చెందగా, లొంగుబాటు పర్వంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల ముందు, పోలీస్ అధికారుల ముందు వేల సంఖ్యలో లొంగుబాట్లు కొనసాగుతునే ఉన్నాయి. ఏరివేత కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీలకు చెందిన అగ్రనేతలతో పాటు ప్లాటూన్ దళాల నాయకులు లొంగిపోయారు. కొద్దిరోజుల క్రితమే ఆపరేషన్ కగార్ 2 ప్రారంభం కావడం 2026మార్చి 31 గడువు ముంచుకస్తుండడంతో ఇంక దండకారణ్యంలో ఉన్న మావోయిస్టుల లొంగుబాట్ల



2 లో..

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక సిద్ధం

99 రోజులు పకడ్బందీగా అమలుకు యాక్షన్ ప్లాన్

అయిదు దశల్లో యాక్షన్ ప్లాన్ కి ప్రణాళిక

కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని సమర్థవంతంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ఈ కార్యక్రమం అమలులో ఉంటుందని తెలిపారు.బుధవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, ప్రణాళిక, ఇరిగేషన్, హోం, రవాణా, వ్యవసాయం, ఉద్యానవన, విద్య, వైద్య, మహిళా శిశు సంక్షేమ, హౌసింగ్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అయిదు దశల్లో అమలు చేయనున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విపులంగా వివరించారు.కార్యాచరణ షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 2న గ్రామస్థాయిలో గ్రామ సభలు, ఏప్రిల్ 16న మండలస్థాయి కార్యక్రమాలు,

# మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగుబాటు..?

## మొదటి పేజీ తరువాయి..

కోసం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు లొంగిపోయిన వారితో కసరత్తులు ప్రారంభించారు. ఆ దశలోనే తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని సారంగపూర్‌కు చెందిన ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రెండు, మూడు రోజుల్లో ఢిల్లీ కేంద్రంగా కేంద్ర ప్రభుత్వ నేతల ముందు లొంగిపోనున్నట్లు విశ్వసనీయ సమాచారం..? దశాబ్దాల తరబడి అప్పటి పీపుల్స్ వార్ ఇప్పటి మావోయిస్టు పార్టీలో ఉద్యమంలో ముఖ్యనేతగా కొనసాగుతూ అడవిలో ఉన్న విప్లవపార్టీలన్నింటిని ఒకటిగా చేసి మావోయిస్టు పార్టీగా ఏర్పడ్డాక గణపతి తొలి ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆయన సారథ్యంలో ఎంతో మంది మావోయిస్టు అగ్రనేతలు అనేక రాష్ట్రాల పరిధిలో విప్లవోద్యమాలు కొనసాగించారు. వయోభారం మీద పడడంతో కొంతకాలంగా ముప్పాల లక్ష్మణరావు నేపాల్ దేశంలోని సురక్షిత ప్రాంతంలో ఉన్నట్లు కొంతకాలంగా ప్రచారం కొనసాగుతుంది. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో లొంగిపోయిన పలువురు మావోయిస్టు అగ్రనేతలు సహకారంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఢిల్లీలో లొంగిపోనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ అత్యంత ముఖ్యమైన ఘట్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, పోలీస్ ఉన్నతాధికారుల సమక్షంలో లొంగిపోతారని సమాచారం. ఏదిఏమైనప్పటికి దశాబ్దాల విప్లవోద్యమంలో దేశంలో అనేక రాష్ట్రాలలో సమాంతర ప్రభుత్వాలను నడిపించిన అగ్రనేత కరీంనగర్ గడ్డపై పుట్టిన ఉద్యమబిడ్డ మావోయిస్టు పార్టీ అనేక ఆటుపోట్లను ఎదుర్కొని సంఖ్యాబలం తగ్గిపోయి చెట్టుకొకరు, పుట్టకొకరుగా మిగిలిన ఈ తరుణంలో ఇక దండకరణ్యాలను షెల్టర్ జోన్ చేసుకుని ఉద్యమాలకు ఇక అవకాశాలు లేకపోవడంతో లొంగిపోతున్న మావోయిస్టు అనుచరగణం బాటలోనే తాను వయోభారంతో పార్టీ ఈ దశలో ఉన్న చరమాంకంలో లొంగిపోతానని..

ఆయనవ ఉద్యమచరిత్రలో ఏనాడు కలలోనైన ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి ఊహించుకోలేకపోవచ్చు...? ఆయన లొంగుబాటుతో ప్రభుత్వాలు విధించిన గడువుకు రానున్న 25రోజుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలలో ఈ అగ్రనేత లొంగుబాటు ఏమేరకు ఎంత ప్రభావం చూపుతుందో.. వేచిచూడాలి.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక సిద్ధం

## మొదటి పేజీ తరువాయి..

మే 2న నియోజకవర్గ స్థాయి సమావేశాలు, మే 22న జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించనున్నారు. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరపనున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, సేవల సమర్థవంతమైన అందజేత ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ నుంచి జిల్లా స్థాయి వరకు పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ప్రజారోగ్యం, రోడ్డు భద్రత, సంక్షేమ పథకాల అమలు, కల్తీ కల్లు-మత్తు పదార్థాల నిరోధం, రైతు సంక్షేమం, విద్య-యువత- క్రీడలు, మహిళా అభ్యున్నతి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావు, ఆర్డీఓ వెంకటేష్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పోడు ముట్టం... పాత పోడు భూములే సాగు

### కాల్వపల్లి ఆదివాసి రైతుల విజ్ఞప్తి
### మంత్రి సీతక్క చొరవ చూపాలని వినతి



ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త

కొత్త పోడు కొట్టవద్దు.. పాత భూమినే సాగు చేసుకోవాలి" అనే నినాదంతోనే ముందుకు సాగుతున్నామని కాల్వపల్లి గ్రామానికి చెందిన ఆదివాసి పోడు భూముల బాధిత రైతులు తెలిపారు. గత 30 ఏళ్లుగా గ్రామంలో 40 కుటుంబాలుగా నివసిస్తూ, 2001లో పోడు కొట్టి 2004 నుంచి నిరంతరం సాగు చేస్తున్నామని పేర్కొన్నారు.పోడు భూమిని కొట్టి 25 ఏళ్ల గడిచినా ఇప్పటివరకు ఎప్పుడూ జేసీబీలు తీసుకొచ్చి ఇలాంటి దౌర్జన్యానికి పాల్పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెస్ట్ అధికారులు అనవసరంగా దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఆదివాసులంటే ఎందుకంత చులకన భావం చూపుతున్నారో అర్థం కావడం లేదన్నారు.2004లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి పోడు భూములకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారని, అయితే ఆయన అకాల మరణంతో అది అమలు కాలేదని గుర్తుచేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో మంత్రి సీతక్క పోడు భూములకు పట్టాలు ఇస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. అయితే ఆ సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేకపోవడంతో అమలు కాలేదన్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ తమ సమస్యలు పట్టించుకోలేదని రైతులు విమర్శించారు. మంత్రి సీతక్క సూచనల మేరకు కొత్తగా అడవిని కొట్టలేదని, పాత భూమినే సాగు చేసుకుంటున్నామని స్పష్టం చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో మంత్రి సీతక్క జోక్యం చేసుకుని పోడు భూములకు వెంటనే పట్టాలు మంజూరు చేసి తమను కాపాడాలని రైతులు వేడుకున్నారు.

# బొగ్గు ఉత్పత్తి ఉత్పధాకతలపై సమీక్షా సమావేశం

రుద్రంపూర్, మార్చి 4 ప్రభాతవార్త

సింగరేణి కొత్తగూడెం ఏరియా జి.ఎం కార్యాలయంలో బుధవారంన కొత్తగూడెం ఏరియాలోని విభాగాధిపతులు, అధికారులతో జిఎం చాంబర్ నందు కొత్తగూడెం ఏరియాకు ఈ ఆర్థిక సంవత్సరం (202526)లో నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకతలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు మాట్లాడుతూ... ఈ ఆర్థిక సంవత్సరం (2025 26) చివరి నెల మార్చిలోకి వచ్చామని ఈ సంవత్సరం కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణకు మొదటి ప్రాధాన్యతను ఇస్తూ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని అందుకు కొరకు తీసుకోవలసిన చర్యల గురించి సంబంధిత వివిధ విభాగాల అధిపతులు, అధికారులతో చర్చించడం జరిగింది. అలాగే నూతనంగా అనుమతులు తీసుకున్న వికె కోల్ మైన్స్ నుండి మట్టి తొలగింపు పనులు త్వరిత గతిన పూర్తి చేసుకొని బొగ్గు వెలికితీతకు కృషి చేయాలని వీకే కోల్ మైన్స్ సంబంధిత ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి నరసింహారావు గారికి మరియు ఇతర సంబంధించిన అధికారులకు తెలియజేస్తూ, రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ నుండి బొగ్గు రవాణాకు ఎటువంటి అంతరాయం కలగకుండా ఉత్పత్తి అయిన బొగ్గును రవాణా చేయాలని ఆర్.సి.హెచ్.పి సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిఎం గారితోపాటు ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, వికెసిఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవీ నరసింహారావు, ఏజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజిఎం ( ఫైనాన్స్) ఈ.బిభత్స, ఏజిఎం (పర్సనల్) జి.వీ మోహన్ రావు, ఏజెంట్ రామ్ భరోస్ మహతో, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం వెంకటేశ్వర్లు, డిజిఎంలు ఎన్. యోహాన్, జై క్రిస్టఫర్, ఇంచార్జ్ ఆర్.సి.హెచ్.పి అజ్మీర శ్రీనివాస్ వివిధ విభాగాలధిపతులు, అధికారులు పాల్గొన్నారు.



# గుప్తనిధుల కోసం తవ్వకాలు

### ఆలస్యంగా వెలుగుచూసిన ఉదంతం

చంద్రుగొండ ప్రభాతవార్త

మండలకేంద్రం చంద్రుగొండలోని ఇద్దరు రైతులకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో గుర్తుతెలియని వ్యక్తులు గుప్తనిధుల తవ్వకాలు చేసిన ఉదంతం ఆలస్యంగా బుధవారం వెలుగుచూసింది. వివరాలిలా ఉన్నాయి. చంద్రుగొండలోని రైతులు మరకాల దుర్గారెడ్డి, మరకాల కృష్ణారెడ్డి అన్నదమ్ములకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో ఈ ఏడాది పత్తి సేద్యం చేశారు. పంట చేను మధ్యలో వేపచెట్టు కింద కాలభైరవ విగ్రహం ఉంది. విగ్రహాన్ని పక్కకు జరిపిన గుర్తు తెలియని వ్యక్తులు పెద్ద ఎత్తున తవ్వకాలు చేశారు. అనంతరం గోతిని పూడ్చేశారు. కొంతకాలం క్రితం జరిగిన ఈ సంఘటన అలస్యంగా వెలుగుచూసింది. కాలభైవుడి విగ్రహాన్ని వెలికిల పడేశారు. ఇది గమనించిన రైతులు భయాందోళనకు గురైయ్యారు. ఈ అంశం ఆ నోట ఈ నోట చర్చనీయంశంగా మారింది. శ్రీనగర్ కాలనీకి సమీపంలో జరిగిన ఈ సంఘటనపై పోలీసులు విచారణ జరిపి నిందితులను శిక్షి ంచాలని బాధిత రైతులు కోరుతున్నారు.

# సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం



## మొదటి పేజీ తరువాయి..

తమ ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వమని పేర్కొన్నారు. రామప్ప-లక్నవరం ఇంటర్ లింకింగ్ పనులకు అదనపు నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం, ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు త్వరితగతిన సాగునీరు అందించాలని ఆదేశించారు.

### సమ్మక్క సారలమ్మ ప్రాజెక్టుపై చర్చ

సమ్మక్క సారలమ్మ ప్రాజెక్టుపై ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం అభ్యంతరాలు వ్యక్తం చేస్తోందని, అక్కడి ముంపు బాధితులకు తగిన పరిహారం చెల్లించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. దేవాదుల ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణపై 15 రోజుల్లో మరోసారి ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.పెండింగ్ పనుల జాప్యంపై కాంట్రాక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పనులు వేగవంతం చేయాలని మంత్రులు ఆదేశించారు. పనుల కొనసాగింపులో ఇబ్బందులు ఉంటే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

### రెండో పంటకు సాగునీరు లక్ష్యం:మంత్రి సీతక్క

అనంతరం మంత్రి సీతక్క తన ఛాంబర్‌లో అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ములుగు జిల్లాలో రెండో పంటకు కూడా సాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి వారం ప్రాజెక్టుల పురోగతిపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. గోదావరిలో నీరు సమృద్ధిగా ఉన్నప్పటికీ గత పాలకుల నిర్లక్ష్యంతో వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి వాగులో ఏడాది పొడవునా నీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని సూచించారు.ప్రభుత్వం ప్రతిపాదించిన సాగునీటి పనులను సమయానికి పూర్తి చేసి ములుగును సస్యశ్యామలం చేస్తామని మంత్రి సీతక్క ప్రకటించారు.

# కొమ్మాలలో ప్రభ బండ్ల జోరు

**దుగ్గొండి, మార్చి 4, ప్రభాతవార్త**

భక్తుల కొంగు బంగారంగా పిలిచే కోమ్మాల లక్ష్మీనర్సింహా స్వామి జాతర సందర్భంగా వివిధ రాజకీయ పార్టీ ప్రభ బండ్ల జోరు కొనసాగింది. బుధవారం బండలంలోని గిర్నిబావిలో ప్రధాన రాజకీయల పార్టీలైన



కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ, సిపిఎం, బిజెపి పార్టీలు రాజకీయ ప్రభబండ్లను కోలాటాలు ఆడుతూ డప్పు చప్పుల్లతో నృత్యలతో ప్రభబండ్లను తరలించారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రభబండ్లను ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ నుండి పలు గ్రామాల నుండి రాజకీయ ప్రభబండ్లను తరలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, రాంరెడ్డి, చెన్నూరి కిరణ్ రెడ్డి, ఒలిగే నర్సింగరావు, ద్యాగం శివాజీ, సొదారపు బాలయ్య, రొట్టె రమేష్, ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ నుండి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రభబండ్లను ప్రారంభించారు. వెంకటాపురం అడవి రంగాపురం, చాపలబండ గ్రామాల్లో గులాబీ రంగు జెండాలు పెట్టుకొని ప్రభబండ్లను తరలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకిను రాజేశ్వర్‌రావు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, మాజీ ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, నాయకులు శంకేశి కమాలాకర్,



పిండి కుమారస్వామి, సింగతి రాజన్న, కంచరకుట్ల శ్రీనివాస్‌రెడ్డి, కామిశెట్టి ప్రశాంత్, యాదగిరి, సుధాకర్, కూస రమేష్, గుండెకారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తొగర్రాయి, నాచినపల్లి గ్రామాల నుండి ఎర్ర జెండాలు పెట్టుకొని ప్రభబండ్లను తరలించారు. సిపిఎం పార్టీ నాయకులు చల్లా నర్సింహారెడ్డి, పుచ్చకాయల కృష్ణరెడ్డి, భాస్కర్ రెడ్డి, ఈసంపెల్లి బాబు సుధాకర్ తదితరులు



పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో పలు రాజకీయ పార్టీలు ప్రభబండ్లతో తరలివెళ్లి నర్సంపేట ఏసిపి రవీందర్‌రెడ్డి, సిఐ సాయిరమణ, ఎస్సై రావుల రణధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో ప్రభబండ్లను తరలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగటి మల్లికార్జున్, నాగేల్లి కొమురయ్య, భాస్కర్, రాజా సాహెబ్, కుసుంబ బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# చేయూత పెన్షన్ పంపిణి కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్

**నెక్కొండ, మార్చి4, ప్రభాతవార్త**

నెక్కొండ పట్టణంలోని ఇందిరా గాంధీ సెంటర్లో నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవ రెడ్డి సూచన మేరకు గత సర్పంచ్ ఎన్నికల్లో నెక్కొండ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం చేయూత పెన్షన్ పంపిణీ కేంద్రాన్ని నూతనంగా ఏర్పాటు చేసి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మరియు ఉపసర్పంచ్ సింగం శ్రావణి కలిసి బుధవారం నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడుతూ నెక్కొండ గ్రామపంచాయతి నిధులతో పోలీస్ స్టేషన్ రోడ్ లో ఉన్న పాత రేడియో స్టేషన్ గదిని పున:నిర్మాణం చేసి 6వ, వార్డు నుండి 14వ, వార్డు వరకు మొత్తం 9వార్డుల లబ్ధిదారులు పెన్షన్ పొందడానికి వీలుగా ఈ పెన్షన్ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ అవకాశాన్ని పెన్షన్ దారులు వినియోగించుకోవాలని, ఎవరు కూడా రైల్వే ట్రాక్ దాటి అవతలి వైపుకు వెళ్లి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని, ఇందిరాగాంధీ విగ్రహం దగ్గర ఉన్న పెన్షన్ కేంద్రంలో అందరూ పెన్షన్లు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే 1వ



వార్డు నుండి 5వ, వార్డు వరకు ఉన్న పెన్షన్ లబ్ధిదారులు ప్రతినెల నెక్కొండలోని పోస్ట్ ఆఫీస్ లో పెన్షన్లు తీసుకోవాలని కోరారు. ఇప్పటినుండి నెక్కొండలో ప్రతి నెల రెండు చోట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూత పెన్షన్ల పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీమతి సింగం శ్రావణి, పంచాయతీ కార్యదర్శి సదానందం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరాబోయిన రమేష్ యాదవ్, వార్డు సభ్యులు రామారపు శిరీష, భూక్యా రవి, మహ్మద్ అమీర్, చల్ల విష్ణు రెడ్డి, దేవనబోయిన విజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా రగోత్తం రెడ్డి, మూసిన శ్రీనివాస్, కొనిజెటి బిక్షపతి, మాజీ సర్పంచ్ చల్లా చెన్నకేశవరెడ్డి, గరికపాటి కృష్ణ రావు, కొత్తకొండ గణేష్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ రావుల చిన్న మల్లారెడ్డి, కక్కెర్ల నాగయ్య, పొట్లపెల్లి విరస్వామి, వనం యాకంతం, తాళ్లపెల్లి భాస్కర్ గౌడ్, ఇండ్ల రవి గడ్డం ఆనందం రావుల నరసింహారెడ్డి కందిక వెంకన్న చల్లా కిషన్ రెడ్డి, మోటం కృష్ణంరాజు, రామారపు రాము, ఎస్కే లాలు, ముసిని సారయ్య, గట్ల వరుణ్, నంగునూరి భాస్కర్, జన్ను రవి, ఈదునూరి ప్రభాకర్ చేయూత పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి మెపా భరోసా



**దుగ్గొండి, మార్చి 4, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) అధ్యక్షులు తాళ్ళ రవీందర్ ముదిరాజ్ తల్లి సుగుణ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తుది శ్వాస విడిచారు .విషయం తెలుసుకున్న మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర కమిటీ, వివిధ జిల్లాల కమిటీల బాద్యులతో కలిసి వెళ్లి తాళ్ల రవీందర్ ముదిరాజ్‌ను పరామర్శించారు. అక్కడితో వదిలేయకుండా బాధిత కుటుంబంకు మేమున్నామనే భరోసా కల్పించాలనే ఆలోచనతో రాష్ట్ర కమిటీ బాద్యులతో కలిసి వరంగల్ జిల్లా లోని దుగ్గొండి మండలం, చంద్రయ్యపెల్లికి వెళ్లి తాళ్ల రవీందర్ ముదిరాజ్ కుటుంబ సభ్యులకు కడుపుసల్ల చేసారు. ఈ సందర్భంగా మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ తల్లి లేకున్నా తల్లిలా చూసుకునే మెపా మీ వెంట ఉంటుందని రవీందర్ కుటుంబానికి భరోసా కల్పించారు. మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ విద్యావంతులతో ఏర్పడిన మెపా ముదిరాజ్ జాతిలోని ప్రతి బిడ్డకు అండగా ఉంటుంది అని తెలిపారు. రవీందర్ గుండె ధైర్యం చేసుకుని దృడంగా నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు కట్ల విజయ్, పంతంగి భాస్కర్, ఉబ్బని రాజు, పాండవుల రామకృష్ణ, దండు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొదించాలి



**దుగ్గొండి, మార్చి 4, ప్రభాతవార్త**

విద్యార్థుల ఉత్తీర్ణతశాతం పెంపొదించాలని నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి అన్నారు. మండలంలోని మల్లంపల్లి కస్తూరిభా గాంధీ బాలిక పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థుల తరగి గదులకు వెళ్లి ఉపాధ్యాయుల భోధనను పరిశీలించారు. ఇంటర్‌మిడియట్ విద్యార్థులు పరీక్ష వెళ్లి వారిపై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థుల ప్రణాళిక ప్రకారం చదువుతే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయికి వెళ్లి పాఠాలను బోధిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అనంతరం విద్యార్థుల హాజరు రిజిస్టర్‌లను, రోజువారి రిజిష్టర్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో బృందం ఆనందమోహన్ రావు, ఎం. భాస్కర్, మంద రాజు, చక్రవర్తుల నాగార్జున రావు, చిట్టిబోతుల సంపత్, స్పెషల్ ఆఫీసర్ మంజుల పాల్గొన్నారు.

## చెన్నారావుపేటకు కోతుల నుండి ఉపశమనం



**చెన్నారావుపేట, మార్చి 4, ప్రభాతవార్త**

చెన్నారావుపేట గ్రామస్తులకు కోతుల బెడద నుండి ఉపశమనం లభించడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో గత కొంతకాలంగా పెద్ద ఎత్తున కోతులు సంచరిస్తుంటాయి అటు పంట పొలాలను ధ్వంసం చేయడమే గాక ఇళ్లలో లోకి వచ్చి స్వైర విహారం చేస్తుం టాయి. అలాగే వీటి మూలంగా ఎంతోమంది గ్రామస్తులు గాయపడి ఆసుపత్రి పాలయ్యారు కాగా కోతుల బెడద నివారించేందుకు గ్రామపంచాయతీ చర్యలు చేపట్టింది గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం నిర్ణయం గ్రామ పెద్దల సూచన సలహాలతో ముందుకు వచ్చారు. బుధవారం ప్రత్యేక బృందాన్ని తీసుకువచ్చి సుమారు 300 కోతులను బోనులో బంధించారు వాటన్నింటిని వాహనాల్లో అటవీ ప్రాంతానికి తరలించినట్లుపేర్కొన్నారు. ఇలానే మిగతా కోతులను సైతం గ్రామంలో లేకుండా చేయాలని వీటితో పాటే పిచ్చి కుక్కల బెడద సైతం నివారించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్‌చ మార్కెట్ డైరెక్టర్ కోరే కుమార స్వామి, జున్నుతుల మహేందర్ రెడ్డి, బొంత శ్రీనివాస్, అడుపరాజు సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**నర్సంపేట, మార్చి 4, ప్రభాతవార్త**



శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో స్వామి వారికి ఉదయం అష్టాభిషేకము దివ్య పడిపూజ మహోత్సవ కార్యక్రమం అర్చన అభిషేకాది కార్యక్రమాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక 26వ వార్డు కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ ని అయ్యప్ప ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు సింగిరి కొండ మాధవ శంకర్, మాదారపు చంద్రశేఖర్, శ్రీరామ్ ఈశ్వరయ్య, సైఫా సురేష్, చింతల కమలాకర్ రెడ్డి ,మిడిదొడ్డి బాబురావు, సింగిరికొండ రవీందర్, గారు దుబ్బ రమేష్, వంగేటి గోవర్ధన్, పాలకుర్తి శ్రీనివాస్, మాదారపు వెంకన్న, దొడ్డ వేణు, చెంచారావు, భూపాల్ రావు, యుగంధర్ రావు, శ్రీరామ్ కిరణ్, బాదం రంజిత్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.




# కొత్తపల్లిలో వైద్య ఆరోగ్య శిబిరం

## వడదెబ్బపై ప్రజలకు అవగాహన

కాటారం, మార్చి 4, ప్రభాతవార్త

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు బుధవారం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్, జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ ఉమాదేవి, మరియు స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం. మోనిక మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య బృందం విస్తృత అవగాహన కల్పించింది. గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షి ంచడంతో పాటు,




గర్భిణీ స్త్రీల గృహాలను సందర్శించి ఆరోగ్య సూచనలు చేశారు. ఎండలో బయటకు వెళ్లేవారు తప్పనిసరిగా శుభ్రమైన తాగునీటిని వెంట తీసుకెళ్లాలి. దాహం వేసినప్పుడు నీటిని చాలా నెమ్మదిగా తాగాలి. వడదెబ్బ తగిలినప్పుడు లేదా నీరసంగా ఉన్నప్పుడు ఓఆర్ ఎస్ ద్రావణాన్ని సేవించాలని సూచించారు. అందుబాటులో లేని పక్షంలో గ్లాసు నీటిలో చిటికెడు ఉప్పు, చెంచా చక్కెర కలిపి తీసుకోవడం ద్వారా డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండవచ్చన్నారు. బయటకు వెళ్లేటప్పుడు కాటన్ వస్త్రాలు ధరించాలని, తలకు టోపీ లేదా రుమాలు చుట్టుకోవాలని, చలువ కళ్లద్దాలు వాడాలని సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే మధ్యాహ్నం వేళల్లో కాకుండా, పనులను ఉదయం లేదా సాయంత్రం వేళల్లోనే పూర్తి చేసుకోవడం ఉత్తమమని తెలిపారు. డ్రై డే పాటించి దోమలు చేరకుండా పరిసరాలను పొడిగా ఉంచుకోవాలని కోరారు. ఈ శిబిరంలో ఎంఎల్ హెచ్ పీ డాక్టర్ గీత, జిల్లా ఎపిడమిక్ టీమ్ సభ్యులు కాపర్తి రాజు, గ్రామ సర్పంచ్ అరుణ, గ్రామ కార్యదర్శి జోష్న, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, మహిళా హెల్త్ అసిస్టెంట్ టి. నాగరాణి, ఆశా కార్యకర్తలు అరుణ, పార్వతి, సరితతో పాటు వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులపై పోలీసుల సుమోటోఖి కేసు ఎలా...!?

## కాటారం మండల అధ్యక్షులు తోట కోటేశ్వర్ పటేల్ తీవ్ర ఖండన

## పోలీసుల తీరుపై మండిపడ్డ మున్నూరు కాపు సంఘం

కాటారం, మార్చి 4, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయడాన్ని కాటారం మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు తోట కోటేశ్వర్ పటేల్ తీవ్రంగా ఖండించారు. ఫిబ్రవరి 19న ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం నుండి జాతీయ రహదారి మీదుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. శోభాయాత్రగా సాగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు, సామాజిక వర్గ ప్రతినిధులు పాల్గొన్నారు. అయితే, ఈ ర్యాలీకి సంబంధించి పోలీసులు తాజాగా సుమోటోగా కేసు నమోదు చేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ సందర్భంగా తోట కోటేశ్వర్ పటేల్ మాట్లాడుతూ.. హిందూ ధర్మ పరిరక్షకుడు శివాజీ మహారాజ్ జయంతిని శాంతియుతంగా జరుపుకోవడం తప్పా అని ప్రశ్నించారు. మున్నూరు కాపు సామాజిక వర్గాన్ని లక్ష ్యంగా చేసుకుని పోలీసులు ఈ విధంగా కేసులు నమోదు చేయడం శోచనీయమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించిన శోభాయాత్రపై పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శించడం సరికాదని ఆయన మండిపడ్డారు. తక్షణమే మున్నూరు కాపులపై నమోదు చేసిన సుమోటో కేసులను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సామాజిక వర్గ సంఘటిత శక్తితో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# కాటారంలో శివాజీ జయంతి నిర్వహణపై పోలీసు కేసుపై బీజేపీ ఖండన

కాటారం, మార్చి 4, ప్రభాతవార్త

గత ఫిబ్రవరి 19న జరిగిన శివాజీ జయంతి ఉత్సవంపై పోలీసులు కేసు నమోదు చేసినట్టు బీజేపీ మండల శాఖ తీవ్రంగా ఖండించింది. హిందువుల హక్కులపై దాడిని ఐక్యతే ఆయుధంగా ముందుకు సాగుతామని పాగె రంజిత్ కుమార్ మాట్లాడుతూ..కాటారంలో హిందువులు శివాజీ జయంతి జరుపుకోవడం నేరమా? ఇది హిందూ వ్యతిరేక శక్తుల ఉద్దేశపూర్వక చర్య అని ప్రశ్నించారు. హిందువులు ఐక్యత పుంజుకుంటే వారి ఆగడాలు ఆగిపోతాయని అన్నారు. మండల కేంద్రంలో జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తే కేసులు ఎందుకు పెడతారని ప్రశ్నించారు. హిందువులకు ఈ హక్కు లేదా? అని ప్రశ్నించారు..!? ఉత్సవ సమితి ఘనంగా నిర్వహించిన జయంతి పై పోలీసు చర్యను బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. ఈ విషయంపై త్వరలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు బీజేపీ కాటారం మండల శాఖ తరపున కలస్తామని పాగె రంజిత్ కుమార్ ప్రకటించారు. పోలీసు శాఖ చర్యలను ఖండించి, హిందువుల హక్కుల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటాము అని హామీ ఇచ్చారు. జిల్లా, మండల నాయకుల పాల్గొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కాటారం మండలంలో హిందూ సంస్కృతి, హక్కుల రక్షణకు బీజేపీ మరింత శక్తివంతంగా పోరాటం చేస్తుందని నాయకులు ఒక్కసారిగా ప్రకటించారు. కాటారం మండలంలో ఈ వివాదం హిందూ సంఘాల్లో కొత్త చర్చనీడకు దారితీసింది.



# వెలుగులు పంచే శ్రామికులకు లైన్‌మెన్ దినోత్సవ శుభాకాంక్షలు

## చీకటిని తరిమి, వెలుగులు నింపే నిజమైన హీరోల పండుగ

## నిరంతర వెలుగుల వెనుక..

## నిత్యం ప్రాణాలతో చెలగాటం..!

కాటారం, మార్చి 4, ప్రభాతవార్త



విద్యుత్తు లేని నిమిషాన్ని నేడు ఊహించలేం. ఉదయం నిద్రలేచింది మొదలు రాత్రి పడుకునే వరకు మన ప్రతి అడుగు విద్యుత్ శక్తితోనే ముడిపడి ఉంది. అయితే, ఈ సౌకర్యం వెనుక వేల సంఖ్యలో లైన్‌మెన్‌ల అలుపెరుగని శ్రమ దాగి ఉంది. ఒక్క సెకను కరెంటు పోతేనే అసహనం ప్రదర్శించే మనం.. ఆ కరెంటును పునరుద్ధరించడానికి లైన్‌మెన్‌లు పడే కష్టాన్ని, ప్రాణాలకు తెగించి వారు చేసే సాహసాన్ని తరచుగా విస్మరిస్తుంటాం. ప్రకృతి వైపరీత్యాలను ఎదిరించి..ఎండలు మండినా, వానలు కురిసినా, పెను తుఫానులు విరుచుకుపడినా.. అందరూ ఇళ్లలో సురక్షి తంగా తలదాచుకుంటే, లైన్‌మెన్ మాత్రం తన ప్రాణాలను పణంగా పెట్టి కరెంటు స్తంభం ఎక్కుతాడు. చిమ్మచీకటిలో, ప్రమాదకరమైన తీగల మధ్య వారు చేసే పని కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, అది సమాజం పట్ల ఉన్న గొప్ప బాధ్యత మరియు అంకితభావంతో ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ మద్ది కిరణ్ కాంత్, లైన్ మెన్లు, అన్మ్యాండ్ వర్కర్లు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాటారం ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల బహిరంగ వేలం

## సీజ్ చేసిన వాహనాలకు వేలం..

## పాల్గొనేవారు ధరావత్తు చెల్లించాలని సూచన..

కాటారం, మార్చి 4, ప్రభాతవార్త

కాటారం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలకు గురువారం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బాదావత్ కిష్టయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో ఉదయం 11 గంటలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎక్సైజ్ అధికారి పర్యవేక్షణలో ఈ వేలం పాట జరుగుతుందన్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు వాహన విలువలో 50 శాతం సొమ్మును ముందస్తుగా ధరావత్తు (డిపాజిట్) రూపంలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వేలం ఖరారైన వెంటనే మిగిలిన మొత్తాన్ని అదే రోజు చెల్లించి వాహనాన్ని అప్పగించుకోవాలని తెలిపారు. వాహనాలు ఉన్నది ఉన్నట్లుగా వేలం వేయబడతాయన్నారు. తుక్కు కిందకు వచ్చే వాహనాలను అక్కడికక్కడే కట్ చేసి మాత్రమే తీసుకెళ్లాలన్నారు. వేలం పాట దక్కించుకున్న వారు ప్రభుత్వం నిర్దేశించిన జీఎస్టీని అదనంగా చెల్లించవలసి ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌స్పెక్టర్ కిష్టయ్య కోరారు.

# ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్ (హకీంపేట్) 4వ తరగతి ప్రవేశాలకు మండల స్థాయి ఎంపికలు

కాటారం, మార్చి 4, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్ (హకీంపేట్) లో 202627 విద్యా సంవత్సరానికి గాను 4వ తరగతిలో ప్రవేశాల కోసం మండల స్థాయి ఎంపిక పోటీలు బుధవారం కాటారం మండల కేంద్రంలో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. క్రీడల్లో ఆసక్తి కలిగిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ ఎంపిక ప్రక్రియను చేపట్టింది. ఈ మండల స్థాయి పోటీల ద్వారా మొత్తం 20 మంది విద్యార్థులను (10 మంది బాలురు, 10 మంది బాలికలు) ఎంపిక చేయనున్నారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు తదుపరి దశలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించబోయే జిల్లా స్థాయి ఎంపికలకు అర్హత సాధిస్తారు. వయోపరిమితి: అభ్యర్థులు సెప్టెంబర్ 01, 2017 నుండి ఆగస్టు 31, 2018 మధ్య జన్మించి ఉండాలి. దరఖాస్తు విధానం: ఆసక్తి గల విద్యార్థులు ముందుగా అధికారిక వెబ్‌సైట్ లో తమ పేర్లను నమోదు చేసుకోవాలి. పత్రాల సమర్పణ: ఎంపికలకు హాజరయ్యే విద్యార్థులు తమ వెంట ఒరిజినల్ ధృవపత్రాలతో పాటు రెండు సెట్ల జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా తీసుకురావాలి. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా నైపుణ్యం గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యా శాఖాధికారి కోరారు. ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని, మరిన్ని వివరాల కోసం స్థానిక మండల విద్యా శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతరకు ముస్తాబై కదులిన ప్రభ బండ్లు

గీసుగొండ ప్రభాతవార్త.




గీసు కొండ మండలంలోని కొమ్మాల గ్రామంలో స్వయంభుగా నెరసన శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి జాతరలో బండ్లు తిరిగే రోజు అధికార ప్రతిపక్ష పార్టీల తరఫున తయారుచేసిన ప్రభ బండ్లను కొమ్మాల విశ్వనాథపురం స్టేజి వద్ద ప్రారంభోత్సవానికి నిలిపారు. ప్రభ బండ్లు మిరిమిట్లు కొలిపే కాంతులతో రంగురంగుల అలంకరణలతో దేదీప్యమానంగా వెలుగొందుచు డప్పుల వాయిద్యాలు ,కోలాటాలు, ఆటపాటలతో మహిళామణులు మగవాళ్లకు తీసిపోము అనే విధంగా డప్పుల వాయిద్యాలు మోగించారు ,అది జనులను ప్రత్యేక ఆకర్షణకు గురిచేసింది ఆనందానికి సంతోషానికి ప్రతీకకా నిలిచింది. జాతరకు వచ్చే ప్రభ బండ్లు ఒకదానికంటే ఒకటి అందంగా తయారుచేసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ,అల్లం బాలకిషోర్ రెడ్డి హైడ్రాలిక్ సాంకేతికతతో తయారుచేసిన ప్రభ బండ్లు భక్తుల ఆకర్షణకు గురి అయ్యాయి. ఈ ప్రభ బండ్లను రేవురు ప్రకాష్ రెడ్డి, కొండ మురళి తన కూతురు సుస్మిత పటేల్ తో కలిసి, ధర్మారెడ్డి ఈ ప్రభ బండ్లను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభోత్సవం చేశారు. మొత్తం మీద ఈ సంవత్సరం కొమ్మాల జాతర ఒక నూతన ఉత్సాహంతో రాజకీయ ఒరవడితో సజావుగా జరుగుతుంది అని చెప్పవచ్చు. సంబంధించిన అన్ని విభాగాల అధికారులు, పోలీసు బలగాలు సర్వశక్తులు వొడ్డీ పనిచేస్తున్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

**నల్లబెల్లి, మార్చి 4,(ప్రభాతవార్త**

పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్నందున జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉదయం వేళల్లో, సాయంత్రం వేళల్లో స్పెషల్ క్లాసులు నిర్వహించాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య అన్నారు. బుధవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్ రిజిస్టర్ పోస్టు ద్వారా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గారికి విజ్ఞాపన పత్రం పంపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్లబెల్లిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పదవ తరగతి



విద్యార్థిని విద్యార్థులకు ఉదయం వేళల్లో, సాయంత్రం వేళల్లో స్పెషల్ క్లాసులు నిర్వహించాలని, విద్యాశాఖ ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని పాటించకుండా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు స్పెషల్ క్లాస్‌లను నిర్వహించడం లేదు దీనివల్ల పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఫెయిల్ అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. జిల్లా కలెక్టర్ ఇట్టి విషయంపై సమగ్ర విచారణ చేపట్టి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఎటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తీగల రాజమౌళి, సబ్ పోస్ట్ మాస్టర్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## పినపాకలో ఘనంగా శ్రీరామనవమికి ఏర్పాట్లు



**తల్లాడ, మార్చి 04, ప్రభాతవార్త**

మండల పరిధిలోని పాత పినపాక గ్రామంలో గల శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా రాముల వారిని పెళ్లికొడుకును చేసే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళలందరూ సామూహికంగా పసుపు కొట్టి, తలంబ్రాలు కలిపే కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమిను పురస్కరించుకుని ఆలయ చైర్మన్ నర్వనేని లక్ష్మణరావు ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా ఉండటం కోసం చలువ పందిళ్ళు కూడా ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు రఘురామాచార్యులు, శ్రీ కృష్ణాచార్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీరామనవమి నాడు కళ్యాణం అనంతరం అన్నదానం కూడా ఏర్పాటు చేయనున్నారు.

## ఘనంగా విద్యుత్ లైన్ మెన్ దివస్ ప్రోగ్రాం..



**భూపాలపల్లి రూరల్, మార్చి 04, ప్రభాతవార్త:**

భూపాలపల్లి రూరల్ సెక్షన్ లో పనిచేస్తున్న విద్యుత్ లైన్ మెన్ లకు ప్రశంసా పత్రం, శాలువాలతో సత్కరించిన జిల్లా ఎస్ ఈ మల్సూర్ నాయక్, డి ఈ టి జగదీష్ బాబు, డి నాగరాజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా గ్రామాలలో నిరంతరం విద్యుత్తు అంతరాయం కలగకుండా, సేవలను ప్రతి ఒక్కరికి అందిస్తున్న లైన్మెన్లను, సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు.. ఈ కార్యక్రమంలో రూరల్ ఏ ఈ సురేష్, గుగులోతు నగేష్, ఎఫ్ఎం బలరాం, లైన్మెన్లు శ్రీకాంత్ రాజు మల్లేశం, తిరుపతి, బాబా సాదిక్ హైదర్, రవి, భానుచందర్, రాజేందర్, మహేష్ సాగర్, గణేష్, యుశాల్, శ్రావణ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందచేత



**రఘునాథపల్లి, మార్చి 4 ప్రభాతవార్త :**

లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ వారి ఆధ్వర్యంలో బుధవారం లాండ్స్ క్లబ్ కార్యదర్శి కడారి శ్రీనివాస్ జన్మదినం పురస్కరించుకొని రఘునాథపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రహీం, పూర్వ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కర్ణకొండ ప్రదీప్, మర్యాల మహేందర్‌రెడ్డి, ఎమ్మారెడ్డి కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని ఆశీర్వదించిన మట్టా దయానంద్



**తల్లాడ, మార్చి 04, ప్రభాతవార్త**

తల్లాడ మండలంలో పలువురు నూతన దంపతులను జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ఆశీర్వదించారు. బిల్లుపాడు, తల్లాడ, అన్నారుగూడెం, బాలపేట గ్రామాల్లో నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, జక్కంపూడి కిషోర్, పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు, దగ్గుల రఘుపతిరెడ్డి, రాయల రాము, గోవిందు శ్రీనివాసరావు, మారెళ్ళ మల్లిఖార్జున్, తాళ్ళ జోసెఫ్, దీవెల కృష్ణయ్య, జక్కంపూడి చంద్రశేఖర్, సర్పంచ్ ఎనిక కృష్ణవేణి, సామినేని రామప్పారావు, గణేశుల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ లైన్‌మెన్ దినోత్సవం వేడుకలు



**జనగామ టౌన్, మార్చి 4 ప్రభాతవార్త :**

జనగామ విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయం ఆవరణలో బుధవారం జాతీయ లైన్‌మెన్ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సంపత్‌రెడ్డి, డీఈ (టెక్నీషియల్) గణేష్, డీఈ



లక్ష్మీనారాయణరెడ్డి, సబ్‌డివిజన్ ఏడీఈ వేణుగోపాల్, టౌన్-1 ఏఈ సోమ, టౌన్-2 ఏఈ చంద్రమోహన్, రూరల్ ఏఏఈ మధు, సబ్ ఇంజనీర్లు మనోహర్, కృప పాల్గొని నరపజలకు నిరంతరం విద్యుత్ సరఫరా అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న విద్యుత్ కార్మికులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఓ అండ్ ఎం సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించి వారికి ప్రశంసాపత్రాలు అందచేశారు. ఈసందర్భంగా పోలు క్లైమింగ్ క్లాంపును అందచేసి వారి సేవలను అభినందించారు. కార్యక్రమంలో టౌన్-1, టౌన్-2 రూరల్ సిబ్బంది, ఎఫ్ఎం, ఎస్ఎల్1, ఎల్ఎం, ఏఎల్ఎం, జెఎల్ఎం, ఆర్టిజన్స్, కట్టర్లు తదితర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**బచ్చన్నపేట, మార్చి 4 ప్రభాతవార్త :**

వాణి హైస్కూల్‌లో బుధవారం స్వయం పరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా నటించి విద్యార్థులకు పాఠాలు బోధించారు. జిల్లా విద్యాధికారిగా ఎండీ సహార, ఉప విద్యాశాఖాధికారిగా యం శ్రీనాథ్, ఎంఈఓగా కక్కర్ల అక్షయ, ప్రిన్సిపాల్‌గా గుంటుపల్లి సాత్విక, కరస్పాండెంట్‌గా యం. సాకేత్ వ్యవహరించారు. కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. హై స్కూల్ స్థాయిలో మొదటి స్థానం యన్.దీక్షిత ద్వితీయ స్థానంలో బి.దీప్తి, భాషా విభాగములో యస్.నాగదుర్గ ప్రథమ, ద్వితీయ ఉప్పులోజు వర్షిత, ప్రైమరీ స్థాయిలో పి. మధుప్రియ ప్రథమ, వై. భవ్యశ్రీ ద్వితీయ స్థానం, ఆప్షనల్ విభాగంలో సిహెచ్. ఉపేక్ష ప్రథమ, జి.రితిక ద్వితీయ స్థానం, అలాగే ప్రీ ప్రైమరీ విభాగంలో ప్రథమ కే. అఖిరానందన్, అలాగే ఏ. శ్రీజ ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుమలత మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం ద్వారా పిల్లలో నాయకత్వ లక్షణాలు పెంపొందమే కాకుండా బాధ్యతాయుత పౌరులుగా తయారు అవుతా అన్నారు. ఇందులో న్యాయ నిర్ణేతలుగా బి.పృథ్వీరాజు ఎస్ఏ ఇంగ్లీష్ జడ్‌పిహెచ్ఎస్, బచ్చన్నపేట, ఎస్.బాబు, సీహెచ్ స్వాతి ఉపాధ్యాయులు వాణి హైస్కూల్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని వారి పిల్లల బోధనను ఆసక్తిగా తిలకించారు. అలాగే స్కూల్ ఉపాధ్యాయులు శ్వేత, షారూక్, సంధ్య, సరళ, కావ్య, స్వప్న, అనూష, శశికళ, పద్మ, రజిత, రోజా, మోనిక పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి వారి నమ్మకాన్ని మరింత బలోపేతం చేసేలా పని చేయాలని ములుగు జిల్లా ఎస్ ఇ ఆనందం అన్నారు. బుధవారం వెంకటాపూర్ సెక్షన్ కార్యాలయంలో లైన్మెన్ దివస్ సందర్భంగా నిరంతర విద్యుత్ సరఫరా కోసం కష్టపడుతున్న విద్యుత్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ మాట్లాడుతూ ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ, ప్రమాదాలను లెక్కచేయకుండా ప్రజలకు నిరంతర విద్యుత్ అందిస్తున్న లైన్మెన్‌లు మరియు ఫీల్డ్ సిబ్బంది సేవలను ప్రశంసించారు. విద్యుత్ శాఖలో సిబ్బంది అంకితభావం, కృషి వల్లే ప్రజలకు నిరంతర సరఫరా సాధ్యమవుతోందని ఆయన పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ రాజు, తిదిని ములుగు సబ్ డివిజన్ ఎన్. వేణుగోపాల్, వెంకటాపూర్ తిని పి. రమేష్, సబ్ ఇంజనీర్ సాంబరాజు, మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీనివాసుని కళ్యాణం

**భక్తి పారవశంతో కళ్యాణ వేడుకను తిలకించిన భక్తులు**

**వెంకటాపురంలో అంబరాన్ని తాకిన వెంకటేశ్వరుని నామస్మరణ**

**స్వామి వారి నామాలు అందజేసిన గూడపాటి దంపతులు**

వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త.

పచ్చని ప్రకృతి నడుమ స్వయంభుగా వెలిసిన శ్రీవెంకటేశ్వర స్వామి, శ్రీ పద్మావతి, శ్రీ అలివేలుమంగ సమేతంగా జరిగిన కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ పుణ్యవేళను పురస్కరించుకుని సుదూర ప్రాంతాల నుంచి అనేక మంది భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం పొందారు. అత్యంత భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన శ్రీ పద్మావతి సమేత అలివేలుమంగపతి కళ్యాణ క్రతువు భక్తులను పరవశింపజేసింది. వేదమంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ ఈ వేడుక దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12.45 గంటలకు వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య ఘనంగా సాగింది. భక్తులు ఆధ్యాత్మిక



ఆనందంలో మునిగిపోయారు. కళ్యాణ వేడుకకు విచ్చేసిన గూడపాటి శ్రీనివాస్-వెంకటలక్ష్మి దంపతులకు ఆలయ కమిటీ తరఫున భజన భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు. భక్తి శ్రద్ధలతో స్వామివారికి మొక్కులు సమర్పించిన వారు ప్రత్యేక పూజల్లో పాల్గొని, సుమారు రూ.3 లక్షల విలువైన బంగారు నామాలను స్వామివారికి సమర్పించారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ ప్రాంగణం మంగళవాయిద్యాల నాదంతో మార్మోగింది. ఈ వేడుకలో సత్య సాయి బాబా సేవ సమితి ఆధ్వర్యంలో తాగునీటి పంపిణీ చేపట్టారు. కళ్యాణం తిలకించేందుకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో పాటు ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల కోసం చలువ పందిళ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. జాతర సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు గంప రాంబాబు, సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహామూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్‌బడే నాగజ్యోతి హాజరయ్యారు. తిరుకళ్యాణం సందర్భంగా తొమ్మిది రోజులపాటు జాతర కొనసాగనుంది. ప్రత్యేక అలంకరణలతో స్వామివారి దర్శనం ఏర్పాటుచేసి, అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఈవో రమేష్, కిరణ్, గంప రాంబాబు, వేల్పూరి లక్ష్మీ నారాయణ, డర్ర దామోదర్, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన పెంచుకోవాలి

**దండు సంజీవరావు**

**జిల్లా ఉద్యాన అధికారి**

గోవిందరావుపేట ప్రభాతవార్త.

రైతాంగం లాభదాయకమైన ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన పెంచుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి దండు సంజీవరావు అన్నారు. బుధవారం మండలంలోని చల్వాయి గ్రామం లో ఆయిల్ ఫామ్ సాగు ప్రాముఖ్యత గురించి జిల్లా ఉద్యాన అధికారి దండు సంజీవరావు మాట్లాడుతూ దేశంలో వంట నూనెల ఉత్పత్తి 16.69 మిలియన్ మెట్రిక్ టన్నులు కాగా 13.2 0 మెట్రిక్ టన్నుల వినియోగం జరుగుతున్నది సంవత్సరానికి భారతదేశంలో 20059 లక్షల టన్నుల వినియోగానికి అవసరం కాగా 100 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతుంది. కావున 67!! పామాయిల్ ఇతర దేశంలో నుండి దిగుమతి సుంకం చెల్లించి తీసుకుంటున్నాము. మన దేశంలో 13.24 లక్షల ఎకరాల్లో సగం ఉండగా ఇంకా 70 లక్షల ఎకరాలు కావాలని వంటనూనెల దిగుబడి భారాన్ని తగ్గించడానికి



భారత్ ఆయిల్ ఫామ్ మిషన్ పథకాన్ని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తుంది. జై శ్రీకాంత్ ఉద్యాన అధికారి ములుగు డివిజన్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ మొక్క పై 90!! రాయితీ అనగా మొక్కకు 20/ రూపాయలు ఎకరానికి 1140/ రూపాయలు (57) మొక్కలు అనగా ఎకరానికి 11600/మొక్కకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా పంట నిర్వహణకు ఎకరానికి సంవత్సరానికి 4200 చొప్పున నాలుగు సంవత్సరాలకు రూ .16,800/పంట యాజమాన్యం కోసం ఇవ్వడం జరుగుతుంది. డ్రిప్పు పరికరాల కోసం ఎస్సీ ఎస్టీ రైతులకు 100!! రాయితీ సన్నా మరియు చిన్న కారు రైతులకు 90!! రాయితీ పెద్ద రైతులకు 80!! రాయితీ ఇవ్వడం జరుగుతుందని సూచించారు. అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగులో నీటి యాజమాన్యం ఎరువులు యాజమాన్యం చీడపీడల నివారణ గురించి ,రైతుల సందేహాలు నివృత్తి చేయడం జరిగింది. జిల్లాలో ఇప్పటివరకు 3600 ఎకరాలలో రైలు ఫామ్ మొక్కలు నాటడం జరిగింది. దీనిలో 400 ఎకరాలు పంట కోతకు రావడం జరిగింది. గోవిందరావుపేట మండలంలో 560 ఎకరాల్లో రైతు2026లు ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారు. దీనిలో సుమారు 100 ఎకరాలకు పంట కోతకు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి డి.సంజీవరావు మరియు మండల ఉద్యాన శాఖ అధికారి జె .శ్రీకాంత్ కే ఎన్ బయో సైన్స్ ఏరియా మేనేజర్ హేమంత్ కుమార్ ఆయిల్ ఫామ్ కంపెనీ కే ఎన్ బయో సైన్స్ ప్రతినిధులు సురేష్, నవీన్, మరియు గ్రామ సర్పంచ్ మేకల రాధా ఉప సర్పంచ్ మధు, ఆత్మ డైరెక్టర్ నరసయ్య గోవిందరావుపేట నాయకులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి మరియు రైతులు మెట్టు అంతిరెడ్డి, రాజు, రమేష్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పసరలో లైన్మెన్ దివాస్ దినోత్సవం

గోవిందరావుపేట ప్రభాతవార్త.

పసర సెక్షన్ పరిధిలో లైన్మెన్ దివాస్ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా డి ఈ నాగేశ్వరరావు ఏ డి ఈ వేణు గోపాల్ ఏ ఈ దేవ్ సింగ్ సబ్ ఇంజనీర్ అఖిల ఆధ్వర్యంలో ఓ!! మ్ స్టాఫ్ కు సన్మానించి అప్రిసియేషన్ సర్టిఫికెట్ అందజేయడం జరిగింది. లైన్ ఇన్స్పెక్టర్ రామచంద్రయ్య, సమ్మిరెడ్డి లైన్మెన్ లు తిరుపతి, వేణు అసిస్టెంట్ లైన్మెన్లు బిక్షపతి, రాజేష్ ,రంజిత్ ,జూనియర్ లైన్మెన్ కృష్ణ, నవీన్ అన్మాండు కార్మికులు సోమిరెడ్డి, సురేందర్ రెడ్డి, వేణు ఆర్టిజన్ గోపి, బ్రేక్డౌన్ బ్యాచ్ శ్రావణ్ కు శాలువాలతో సన్మానించి అప్రి కేసన్ సర్టిఫికెట్స్ ఇచ్చి అభినందించారు.



# ములుగు వార్త

## గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



మండలంలోని వెళ్తుర్లపల్లి గ్రామపంచాయతీ నూతన భవనం కోసం భూమి పూజ చేశారు. బుధవారం సర్పంచ్ బొజ్జ శారద జగన్మోహన్ రావు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. సుమారు 20 లక్షల నిధులతో నూతన భవనాన్ని నిర్మించనున్నట్లు, ఆరు నెలలలో భవన నిర్మాణం పూర్తి చేయనున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, పల్లెలలో ప్రభుత్వ కార్యాలయాల కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మూడు రాజు, మాజీ ఎంపీపీ బు రజిత సమ్మయ్య, ఉప సర్పంచ్ గణవేని స్వామి, పంచాయతీ రాజ్ శాఖ ఏ ఈ సాయి ప్రకాష్, కార్యదర్శి దుర్గాప్రసాద్, వార్డు మెంబర్లు కాట్ల రజిత, పెండల స్వప్న, శ్రీ సలీం పాషా, బూరుగుల సుమలత శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లైన్మెన్ దినోత్సవం సందర్భంగా విద్యుత్ సిబ్బందికి ఘన సన్మానం

మల్లంపల్లి, ప్రభాతవార్త:

బుధవారం లైన్మెన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా మల్లంపల్లి సెక్షన్‌లో విద్యుత్ శాఖ క్షేత్ర స్థాయి సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్మెన్లు, అసిస్టెంట్ లైన్మెన్లు, జూనియర్ లైన్మెన్లు, కట్టర్స్, అన్‌మ్యాన్ సిబ్బంది, సబ్‌స్టేషన్ ఆపరేటర్లను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన అధికారులు సిబ్బంది అందిస్తున్న సేవలను కొనియాడారు. ఎండలోనూ, వర్షంలోనూ, రాత్రింబగళ్లు ప్రమాదాలను లెక్కచేయకుండా పనిచేస్తూ విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం వారి త్యాగానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో తుఫానులు, గాలివానల సమయంలో విద్యుత్ లైన్ల మరమ్మతులు చేయడంలో సిబ్బంది చూపుతున్న నిబద్ధత అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై కూడా సిబ్బందికి అవగాహన కల్పించారు. విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు భద్రతా పరికరాల వినియోగం తప్పనిసరి చేయాలని, ప్రతి పని ముందు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యుత్ శాఖలో పనిచేసే ప్రతి సిబ్బంది తమ ఆరోగ్యం, భద్రతను కాపాడుకుంటూ విధులు నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి ఏఈ వెంకటేష్, సబ్ ఇంజనీర్ శివ, ఎల్ఐలు వీరస్వామి, వెంకటరెడ్డి, లైన్మెన్లు సుధీర్ రెడ్డి, జాఫర్ పాషా, ఏఎల్ఎంలు శివశంకర్, షరీఫ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు. సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పరస్పర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.



# గుట్ట నుండి గుడికి చేరిన నాగులమ్మ

**వైభవగా సాంప్రదాయ బద్ధంగా పూజలు**

మంగపేట మార్చి4, ప్రభాతవార్త.



గండోర్రె గుట్ట వద్ద నాగులమ్మకు రెండు గంటలకు పైగా ప్రత్యేక పూజలు ఎర్రెట్టల గుట్ట నుండి సడాలమ్మ ను తెచ్చిన పూజారులు గోదావరి పుణ్య స్నానాలు ఆచరించిన పూజారులు, వడ్డెలు మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధి లో గల లక్ష్మీ ్మ నర్సాపూర్ గ్రామం లో నాగులమ్మ జాతర రెండో రోజు బుధవారం నాగులమ్మ ,సడాలమ్మ రాక తో జాతర ముఖ్య ఘట్టం ప్రారంభమైంది. ఉదయం 11గంటలకు నాగులమ్మ ప్రధాన పూజారి బాడిశ నాగరమేష్ ఆధ్వర్యంలో ఆదివాసీ పూజారులు వడ్డెలు సమీపంలో ఉన్న గండోర్రె గుట్ట ప్రాంతంలో సుమారు రెండు గంటలకు పైగా నాగులమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేసమయం లో ఎర్రెట్టల గుట్ట వద్దకు వెళ్ళిన పూజారులు సడాలమ్మ కు పూజలు చేసి నాగులమ్మ ను సడాలమ్మ ను అర్థి బిడ్డల డోలు వాయిద్యాల నడుమ తీసుకు వచ్చి, లక్షి ్మ నర్సాపూర్ గ్రామం లో నాగులమ్మ కు చెందిన డాలు జెండా లతో ఎదుర్కోలు నిర్వ హించారు. అనంతరం రమణక్కపేట సమీపంలో గల గోదావరి నది వద్దకు చేరుకొని పూజారులు ఏడు చెలిమలు తీసి వివిధ రకాల దళాలతో అభిషేఖాలు, పుణ్యస్నానాలు నిర్వహించారు. అనంతరం నాగులమ్మ ఆలయానికి తీసుకు వొచ్చి గద్దెల పై ప్రతిష్టించారు.రాత్రి 8 గంటలకు చుంచుపల్లి గ్రామం నుండి అమ్మవారికి చెందిన అవిరేణి కుండలను ఆదివాసీ మహిళలు ఆలయానికి సమర్పించారు.ఆలయ ధర్మకర్త,మెనిజింగ్ ట్రస్టీ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి ,పూజ కార్యక్రమాలను పర్యవేక్షి ంచగా పూజారులు సోడి సత్యం,కుర్సం పుల్లయ్య, కట్టం సమ్మక్క,చౌళం భవాని,మడకం సుప్రజ, పోలిశెట్టి స్వరూప,వడ్డెలు కోర్స శ్రీకాంత్ , మూయబోయిన శివ,తుర్స చిన్నబ్బాయి, కారం రాజేష్ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కులపెద్దలు కుర్సం విష్ణుమూర్తి, మడకం రాజేశ్వర్ రావు, చౌళం వెంకటేశ్వర్లు ,కొమరం మాధవ రావు, కొమరం పాపారావు, ఇరప రామకృష్ణ, ఇందారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లైన్ మెన్ దివాస్ కార్యక్రమం

**ఉత్తమ సేవలందించిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేత**

**అంతరాయం లేని విద్యుత్ అందించడంలో కార్మికుల పాత్ర కీలకం ఎస్ ఈ ఆనందం**

ప్రభాతవార్త ఏటూరు నాగారం మార్చ్ 4:

మండల కేంద్రంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ నందు లైన్ మెన్ దివాస్ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ ఆనందం హాజరై మాట్లాడుతూ అంకితభావంతో సేవలు అందించడం ప్రశంసనీయమని నిరంతరం అంతరాయం లేని విద్యుత్తును అందించడంలో విద్యుత్ శాఖ కార్మికుల పాత్ర కీలకమని కొనియాడారు.ఇంటింటికి విద్యుత్ సరఫరా నిరంతరం జరిగేందుకు విద్యుత్ శాఖలోని ఏఈ నుండి కిందిస్థా హెల్పర్ వరకు చెమటోడ్చి పనిచేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ ఆదా చేయా లని ,ఎర్త్ పైపులు అమర్చుకోవాలని సూచించారు ., వేసవి సమయంలో విద్యుత్ ఉపకర వస్తువులు నిరంతరం వాడకుండా వాటికి కూడా కొంత సమయం కేటాయించాలన్నారు. ఎక్కడైనా విద్యుత్తు సమస్యలు ఉంటే వెంటనే మా సిబ్బందికి ఫిర్యాదు చేయాలని సూచించారు. అక్రమ విద్యుత్తును ఉపయోగించినట్లయితే వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు . అనంతరం లైన్ ఇన్స్పెక్టర్ కొండ సమ్మయ్య మాట్లాడుతూ లైన్ మెన్ దివస్ సందర్భంగా సంస్థకు అమూల్యమైన సేవలు అందిస్తున్న కార్మికుల సేవలను గుర్తించి ప్రోత్సాహకరంగా ప్రశంసా పత్రాలను అందజేస్తున్న టీజీ ఎన్ పి డీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్ గారికి ఉన్నతాధి కారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మని అన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా కోసం 24/7 పనిచేస్తామని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో టెక్నికల్ డిఈ రాజు, ఏటూరు నాగారం డి ఈ పురుషోత్తం, ఏడిఈ ఉమా రావు, ఏఈ స్వామి పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాలలో ప్రవేశానికి కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ...**

భూపాలపల్లి రూరల్, మార్చి 04, ప్రభాతవార్త:



తెలంగాణ క్రీడా పాఠశాలల లో ప్రవేశానికి అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.బుధవారం ఐడిఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణా క్రీడా పాఠశాల ఆహ్వాన పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..202627 సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్, హకీంపేట్ లో 10 బాలురు మరియు 10 బాలికలు చొప్పున 202627 సంవత్సరానికి గాను నాల్గవ తరగతిలో ప్రవేశానికి ఎంపిక కొరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కార్యాలయము, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యంలో మండల స్థాయి మరియు జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నాము.అర్హులు అయిన అభ్యర్థులు విద్యార్థిని, విద్యార్థులు https://tgss.telangana.gov.in/ వెబ్ సైట్ లో తేది : 26.02.2026 నుండి 04.03.2026 లోపు పేరు నమోదు చేసుకోగలరు.ఎంపికలకు వచ్చే అభ్యర్థుల వయస్సు 4వ తరగతి కొరకు 8 సంవత్సరాలలోపునాల్గవ తరగతి చదువబోతున్న విద్యార్థులు అర్హులు.మండల స్థాయి పోట్టిలు తేది. 13.03.2026 నుండి 17.03.2026 లోపు మండల విద్య అధికారి ద్వారా నిర్వహించబడును మండల స్థాయిలో ఎంపికైన 4వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా స్థాయి ఎంపికల తేదిని త్వరలోనే తెలియచేస్తామనీ అంబేద్కర్ స్టేడియం, కృష్ణ కాలనీ , భూపాలపల్లి లో నిర్వహించబడును.రాష్ట్ర స్థాయిలో జరుగు ఎంపిక తేది: 27.04.2026 నుండి 01.05.2026 వరకు జరుగును.మండల మరియు జిల్లా స్థాయి క్రీడా పోటిలకు హాజరగు విద్యార్థిని, విధ్యార్థులు ధ్రువ పత్రలు ఒరిజినల్ మరియు జిరాక్స్ కాపిలు తీసుకురావాలనిప్రస్తుత పాఠశాల నుండి వయస్సు !! స్టడీ సర్టిఫికేట్. ఎమ్మార్వో/ పంచాయతీ/ మున్సిపాలిటీ/ కార్పొరేషన్ నుండి జనన నమోదు ధృవీకరణ పత్రం.
3వ తరగతి పురోగతి నివేదికల కాపీలు. ఆధార్ కార్డ్ ,కుల ధృవీకరణ పత్రం , (02) ప్రస్తుత పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు.జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయి ఎంపిక కొరకు నిర్వహించబడే పరిక్షలు: ఎత్తు ,బరువు ,,30 మీటర్స్ ఫ్లయింగ్ స్టార్ట్ , స్టాండింగ్ బోర్డ్ జంప్ , 6శ్రీ10 మీటర్ షటిల్ రన్ ,వర్టికల్ జంప్ , ఫ్లెక్సిబిలిటి టెస్ట్ , 1కేజీ. మెడిసిన్ బాల్ పు ట్ , 800 మీటర్స్ రన్,మెడికల్ టెస్ట్ , ఏ జ వెరిఫికేషన్. కావున ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు ఆన్లైన్ లో పేరు నమోదు చేసుకొని మండల విద్య శాఖ అధికారిని సంప్రదించి పోటి లలో పాల్గొనాలనీ ఇతర వివరాలకు మండల విద్య శాఖ అధికారి ని సంప్రదించలని మండల స్థాయిలో ఎంపిక అయిన విద్యార్థిని, విద్యార్థులు జిల్లా స్థాయిలో ఎంపికల తేదిని త్వరలోనే తెలియచేస్తాము. క్రీడా పోటీలు అంబేద్కర్ స్టేడియం, కృష్ణ కాలనీ , భూపాలపల్లి లో నిర్వాహించడం జరుగుతుందని తెలిపారు..

# వైన్ షాపులో పని చేస్తున్న ఎంప్లాయ్ పై సర్పంచ్ దాడి....?

బయ్యారం,ప్రభాత వార్త,మార్చి 4.

బయ్యారం మండలంలోని జగ్గుతండ పంచాయతీ పరిధిలో కనకదుర్గ వైన్ షాపులో బుధవారం తను అడిగిన బీరు ఇవ్వలేదంటూ వైన్ షాప్ కౌంటర్ పని చేస్తున్న ఎంప్లాయ్ పై మండలానికి చెందిన ఓ సర్పంచ్ బార్ షాప్ లోకి దూరి ఇష్టనుసారం బూతులు తిడుతూ దాడికి పాల్పడినట్లు సమాచారం..దీనిపై బాధితుడు బత్తుల గోపి వైన్ షాపులు కౌంటర్లో విధులు నిర్వహిస్తుండగా బుధవారం రాత్రి మండలంలోని ఓ గ్రామపంచాయతీ కీ చెందిన సర్పంచ్ బీర్ బాటిల్ కావాలని అడగగా సంబంధించిన కంపెనీ బీరు లేదని వేరే కంపెనీలకు చెందిన బీరు ఉన్నదని తెలపడంతో ఆ బీరు ఎందుకు అమ్మడం లేదని ఇష్టమొచ్చినట్లు బూతులు తిడుతూ దాడికి పాల్పడినట్లు బాధితుడు తెలిపారు.దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.



# ఏటూరునాగారం వార్త

# వెంకటేశ్వర స్వామి కళ్యాణం కమనీయం

మంగపేట మార్చి4, ప్రభాత వార్త.



శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం వైభవంగా జరిగింది శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి. వెంకటేశ్వర కళ్యాణం కమనీయం అని సాంబశివరెడ్డి అన్నారు బుధ వారం ఆయన నూగూరు వెంకటాపురం మండల కేంద్రంలోని స్థానిక వెంకటేశ్వర ఆలయంలో నిర్వహించిన పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి సాంబశివరెడ్డి స్నేహలత దంపతులు హాజరయ్యారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకుని కళ్యాణానికి హాజరు కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు స్వామి వారిపై ఉన్న భక్తితో వెంకటేశ్వరుని కళ్యానం సందర్భంగా పట్టు వస్త్రాలు ఈరోజున సమర్పించినట్లు తెలిపారు సమాజ శ్రేయస్సు, సకల జనులకు మంచిని ప్రసాదించాలని దేవుడిని కోరినట్లు సాంబశివరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు పురోహితులు సాంబశివరెడ్డి వ్యక్తిగత సిబ్బంది పాల్గొన్నారు కాగా ఈ సంవత్సరం స్వామివారి కల్యాణానికి వేలాది సంఖ్యలో భక్తులు హాజరై భక్తి శ్రద్ధలతో స్వామి వారి కళ్యాణాన్ని వీక్షి ంచారు.

# కరాటే పోటీలలో రాణించిన దుంపల్లిగూడెం విద్యార్థులు.

**ప్రతిభ కనబరిచిన విద్యార్థులను**

**అభినందించిన పసర ఎస్.ఐ. తాజుద్దీన్**

గోవిందరావుపేట ప్రభాతవార్త.

చోటే కాన్ రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో దుంపెల్లిగూడెం విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచి మెడల్స్ సాధించారు. బుధవారం పాఠశాలలో హెడ్మాస్టర్ తిరుపతయ్య ఆధ్వర్యంలో మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్ కే తాజుద్దీన్ హాజరై విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులకు 5000 రూపాయల నగదు మరియు ఇన్స్ట్రక్టర్ కు 2000 రూపాయల నగదు అందించి ప్రోత్సహించారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ భానోత్ సీతారాం నాయక్ విద్యార్థులు ముందు ముందు గ్రామానికి భరించ మంచి పేరు ప్రతిష్టలు సాధించి పెట్టాలని వారి అభివృద్ధికి ఎనిమిది వేల రూపాయల నగదును అందించారు.ప్రథమ స్థానం పొందిన, శ్రవన సింధు, నూతన, ద్వితీయ స్థానం సాయి ప్రియ, స్వేచ్ఛ, తృతీయ స్థానం, శరణ్య లను ముందు ముందు కరాటే లో విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. మండల విద్యాధికారి గొంది దివాకర్ మాట్లాడుతూ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరచడం గర్వించదగ్గ విషయమని అన్నారు. విద్యార్థులకు వారికి ఇష్టమైన రీతిలో శిక్షణ ఇస్తే మరింత ప్రతిభ కనబరుస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో, గ్రామ పెద్దలు, సూది రెడ్డి జనార్ధన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కట్ల జనార్ధన్ రెడ్డి, , గ్రామస్తులు, ములుగు జిల్లా, సూర్యషో టో కాన్, కరాటే కోచ్ గొంది మొగిలిగారు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆసరా పెన్షన్ దారులకు రూ 16 కో

### చిల్లర లేవని చిల్లరగా నొక్కుతున్న అధికారులు
### ఆవేదన చెందుతున్న పెన్షన్ దారులు

**ఆత్మకూరు మార్చి4 ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వ ఆసరా పెన్షన్ పథకం ద్వారా సమాజంలోని అత్యంత బలహీన వర్గాలైన వృద్ధులు,వితంతువులు, వికలాంగులు,చేనేత,గీత,బీడీ,కార్మికులు,ఎయిడ్స్ బాధితులకు,ఒంటరి మహిళలకు ఆర్థిక భద్రత ను తెలంగాణ రాష్ట్రం కల్పిస్తుంది.ఈ పెన్షన్ వారి అవసరాలను తీర్చుకోవడానికి,గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి సహాయపడుతుంది.ఇది ప్రత్యేకించి జీవనోపాధి కోల్పోయిన వారికి, వయస్సు,అనారోగ్యం లేదా ఇతర కారణాల వల్ల సంపాదించే శక్తిని కోల్పోయిన వారికి నెలవారీ పెన్షన్ అందిస్తుంది.దీని యొక్క ముఖ్య ఉద్దేశం ఇతరులపై ఆధారపడకుండా, స్వతంత్రంగా, ఆత్మగౌరవంతో జీవించడానికి అవసరమని భావించి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ఆసరా పెన్షన్ ఒకటి.ఈ పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ప్రతి నెల ఆర్థిక సహాయం అందిస్తూ వారి జీవనోపాధికి తోడ్పడుతోంది.అయితే హనుమకొండ జిల్లా పరిధిలోని ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలో పెన్షన్ పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.( పెన్షన్ దారులు అడిగే సాహసం కూడా చేయలేకపోతున్నామని అంటున్నారు.ఒక వేళ



అడుగుతే ఏమైనా ఇబ్బందులు కలుగ చేస్తారని వాపోతున్నారు.కాగా కొందరు పెన్షన్ పై ఆధారపడి జీవిస్తున్న తమలాంటి పేద వర్గాల వారికి ఈ రూ.16 కూడా ఎంతో ముఖ్యమని లబ్ధిదారులు చెబుతున్నారు.ముఖ్యంగావృద్ధులు మందుల కోసం, కొందరు నిత్యావసర సరుకుల కోసం ఈ పెన్షన్ మొత్తాన్ని వినియోగించుకుంటున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో కోత విధించడం తమపై భారంగా మారిందని వారు అంటున్నారు.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించి పూర్తి మొత్తాన్ని లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆసరా పెన్షన్ దారులు డిమాండ్ చేస్తున్నారు..

## ఆర్టీఓ.... ఒక్కసారన్న వచ్చిపోవా

### నీ లైసెన్స్ దారులు ఎలా నడుపుతున్నారో చూడు
### మూల మలుపుల వద్ద వాహనాలు నిలుపొచ్చా

**( పరకాల ప్రభాతవార్త )**

అడ్డగోలుగా ఆటోల అడ్డాలు. మూలమలుపుల చెంతనే పార్కింగ్ లు దరిమిలా రోడ్డు ప్రమాదాలు. ఇష్టారాజ్యంగా ఆటోలు నడిపేవారు వ్యవహరిస్తున్నారని పరకాల ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా పరకాల బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద అంబాల రూటులో, అలాగే హన్మకొండ రహదారిలో సెంటర్ మూల మలుపుల వద్దనే ఆటోలు నిలుపుతారు. అలాగే సెంటర్ నుంచి హుజురాబాద్ రూటులో బస్సులు లోపలికి వెళ్లే దారి చెంతనే ఆటోల అడ్డా హన్మకొండ రూటులో బస్సులు బయటికి వచ్చే దారి మూలమలుపు వద్ద ఆటోలకు అడ్డాలుగా మార్చుకున్నారు. బస్ స్టేషన్ రెండు దారులలో ఆటోలే. అసలు మూల వద్ద ఆటోలు గానీ, ఇతర వాహనాలు నిలిపి కూడా ఉంటుంది. అయినా నిబంధనలు ఇక్కడ బేఖాతర్. ఇష్టారాజ్యంగా అడ్డగోలు కొనసాగుతున్న ఆటోల నిర్వాకం పట్ల వాహనాల తనిఖీ నిర్వహించి చర్యలు తీసుకోవాలని పాదచారులు కోరుతున్నారు. బస్ స్టేషన్ సెంటర్ నాలుగు ప్రధాన రహదారుల్లో రోజుకు కనీసం రెండు రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది.అంతేగాకుండా మైనర్ లు అతివేగంతో వాహనాలు నడుపుతూ భయాందోళనకు గురి చేస్తున్నారు. వారికి అసలు లైసెన్స్ పొందే వయస్సు కూడా ఉండదు. నిరక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆటోలు, అడ్డగోలు డ్రైవింగ్ చేసే మైనర్ల పట్ల చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉందని స్థానికులు చెబుతున్నారు. కాగా ఆర్టీవో గారు... జర ఒక్కసారి పరకాలకు వచ్చిపోరా! అంటూ ప్రజలు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహా ధర్నా

### మాదిగలకు రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలి
### ఎం ఎస్ పి అధికార ప్రతినిధి మంద కుమార్

**మార్చి 04, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

లోక్ సభ స్థానాల్లో కాంగ్రెస్ మాదిగలకు ఒక్క టికెట్ కూడా ఇవ్వకుండా అన్యాయం చేసింది అని మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మంద కుమార్ మాదిగ అన్నారు.అధిష్టానాన్ని ఒప్పించి మాదిగలకు రాజ్యసభ వచ్చేలా చూడాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిదే అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి ప్రస్తుతం భర్తీ కాబోతున్న రాజ్యసభ స్థానాలలో కాంగ్రెస్ మాదిగలకు ఒక స్థానం ఇవ్వాలని , గత లోక్ సభ ఎన్నికల్లో ఒక్క టికెట్ కూడా ఇవ్వకుండా మాదిగలకు చేసిన అన్యాయం చేయడం జరిగింది అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం నుండి మాదిగలకు పార్లమెంట్ లో రాజకీయ ప్రాతినిధ్య లేకుండా కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ నుండి పార్లమెంట్ లో ఒసిలకు, బీసీలకు, ఎస్టీలకు అలాగే ఎస్సీలలో మాలలకు ప్రాతినిధ్యం ఉందని అన్నారు అలాగే చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఏకకాలంలో టీడీపీలో తెలంగాణ నుండి ఇద్దరు మాదిగలు లోక్ సభ లో ఉన్నారు.అందులో ఒకరు మంద జగన్నాథం మరొకరు సుగుణ కుమారి. అదే సమయంలో టీడీపీ నుండి మరొకరు రాజ్యసభలో మాదిగ సామాజిక వర్గం నుండి ఆకారపు సుదర్శన్ ఉన్నారు.కానీ రేవంత్ రెడ్డి కాలంలో మాదిగలు లోక్ సభలో,




రాజ్యసభలోను ఒక్కరు కూడా లేకుండా పోయారని అన్నారు. రాజశేఖర్ రెడ్డి , చంద్రబాబు నాయుడులతో పోల్చుకుంటే మాదిగలకు సరైన ప్రాతినిధ్యం, గుర్తింపు ఇవ్వడంలో రేవంత్ రెడ్డి చాలా వెనుకబడి ఉన్నాడని స్పష్టం చేశారు. మాదిగ బిడ్డే ముఖ్యమంత్రిగా ఉన్నాడని అనుకోవాలని మాదిగలకు గొప్పలు చెప్పుకున్న రేవంత్ రెడ్డి ఆచరణలో మాత్రం మాదిగ జాతిపై సవతి ప్రేమను చూపుతున్నాడని అన్నార. ఈ కార్యక్రమాన్ని వేల్పుల సూరన్న, పుట్ట రవి మాదిగ జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, మంద రాజు మాదిగ, గంగరపు శ్రీనివాస్ మాదిగ అక్కణకుంట వెంకటస్వామి, రాజరాపు బిక్షపతి మాదిగ, రేణుకుంట్ల మహేష్ మాదిగ, రజనీకార్ మాదిగ, అనిల్ మాదిగ, రాజరాపు కిరణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్‌మెన్ల సేవలు వెలకట్టలేంట్రాన్స్ కో ఏడిఈ దేవేందర్ నాయక్

**పరకాల మార్చి 4 (ప్రభాతవార్త )**

విద్యుత్ లైన్‌మెన్‌ల సేవలు వెలకట్టలేమని ట్రాన్స్ కో ఏడిఈ దేవేందర్ నాయక్ అన్నారు. జాతీయ లైన్‌మెన్ దినోత్సవాన్ని పరకాల సబ్ డివిజన్ విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో సోమవారం పరకాల పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవేందర్ నాయక్ ముఖ్యఅతిథితగా విచ్చేసి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో లైన్‌మెన్‌లు అందించే సేవలు



అమోఘమన్నారు. విద్యుత్‌శాఖ ఏఈ రాజు మాట్లాడుతూ విద్యుత్‌శాఖలో లైన్‌మెన్‌లు పునాదివంటివారన్నారు.

## విద్యుత్ లైన్మెన్ సేవలు వెలకట్టలేనివి

**భీమదేవరపల్లి: మార్చి 4(ప్రభాతవార్త)**

నేషనల్ లైన్‌మెన్స్ డే సందర్భంగాహుజురాబాద్ డీఈఈ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలం పరిధిలోనిముల్కనూర్ గ్రామంకు చెందిన హుజురాబాద్ రూరల్ సెక్షన్ సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ అలిగిరెడ్డి వెంకట రాజా రెడ్డిని బుధవారం ఘనంగా సన్మానించారు.విద్యుత్ సరఫరా వ్యవస్థను నిరంతరం కొనసాగించడంలో, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసినందుకు గుర్తింపుగా ఈ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఈ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. సేవాభావంతో పనిచేస్తున్న లైన్‌మెన్ లు, అధికారులు విద్యుత్ శాఖకు మూలస్తంభాలు గా నిలుస్తున్నారని అభినందించారు.






## సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేసిన సర్పంచ్ గుగులోత్ సునీత శ్రీనివాస్

**రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 24**



గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారీ ఆదేశాల మేరకు,రాయపర్తి మండలం,జింకురాం తండా గ్రామంలో ఈ రోజు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో,ముఖ్య అతిధిగా పాల్గొన్ని,స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించి జిం కురాం తం డా సర్పంచ్ గుగులోత్ సునీత శ్రీనివాస్ గారు ఈ కార్యక్రమంలో..ఉప సర్పంచ్ భూక్య సర్వన్,1వ వార్డ్ గుగులోతు శ్రీనూ,2వ వార్డ్ గుగులోతు మైబు,3వ వార్డ్ లకవత్ సురేష్,4వ వార్డ్ భూక్య జ్యోతి 5వ వార్డ్ మలోతు సునీత స్థానిక నాయకులు యాకు నిమ్య రవి ప్రశాంత్ మనోజ్ ధర్మ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లైన్ మెన్ బడతపురపు వెంకన్నకు సన్మానం

**రాయపర్తిప్రభాతవార్త ఫిబ్రవరి 24**



రాయపర్తి వుదయం ప్రతినిధి: తెలంగాణ విద్యుత్ రాయపర్తి ఏఈ కుంట శ్రీధర్ లైన్ మెన్ డే సందర్భంగా రాయపర్తి లైన్ మెన్ బడిదపురపు వెంకన్న ను రాయపర్తి ఏఈ కుంట శ్రీధర్ సేవలను గుర్తించి శాలువలతో సన్మానం చేశారు. ఏఈ శ్రీధర్ మాట్లాడుతూ మాట్లాడుతూ భద్రత దినోత్సవం సందర్భంగా సిబ్బంది భద్రత పాటించాలని వివరిస్తూ సకాలంలో పనులు చేయాలని తోటి కార్మికులను ఎస్ ఎల్ ఐ రవీందర్, ఎల్ ఐ లు బి కిషన్, ఏ రామ్మూర్తి, ఏఎల్ఎం రవీందర్ ,ప్రభాకర్, బీమా , ప్రభాకర్ రవి రాజశేఖర్ రమేష్ రామకృష్ణ సారయ్య మహేష్ రంజిత్ వీరందరికీ లైన్మెన్ డే పురస్కరించుకొని శాలువలతో సన్మానం చేశారు

## పాఠశాల ప్రహరీ కి భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్ మాచర్ల కుమార్ స్వామి

**భీమదేవరపల్లి: మార్చి 4 (ప్రభాతవార్త)**



భీమదేవరపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడను ఈజీఎస్ నిధుల ద్వారా నిర్మించేందుకు బుధవారం భీమదేవరపల్లి గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, ఏఈ వినయ్ రెడ్డి, జడ్.పి.హెచ్.ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వార్డు సభ్యులు సంధ్య, పోలు అశోక్, వెంకటేశ్వర్లు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

## ఘనంగా జన్మదిన వేడుకలు

## నిర్వహించిన పార్టీ శ్రేణులు

**వర్ధన్నపేట/మార్చి 04 ప్రభాత వార్త**



ప్రజల సమస్యల పరిష్కారం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జన్మదిన వేడుకలు ఆయన స్వగృహంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పాలకుర్తి శ్రీకాంత్,బృందం ఎమ్మెల్యే ను కలిసి, కేక్ కట్ చేయించి, శాల్వాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**సేవలోనే పరమార్థం పాలకుర్తి సారంగపాణి**

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రశంసల జల్లు కురిపించారు. తన జన్మదిన వేడుకల్లో కూడా ప్రజల బాగు కోసం ఆలోచించే గొప్ప మనసున్న వ్యక్తి ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు, ప్రజల సమస్యలను పరిష్కరించడం, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తన దినచర్యగా మార్చుకున్న నిరుపమాన నాయకుడు ఆయన, శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన నాయకులను, అభిమానులను, ప్రజలను ఎంతో ఓపికతో ఆహ్వానించి అందరినీ పలకరించడం ఆయన సంస్కారానికి నిదర్శనం అని కొనియాడారు. పుట్టినరోజు నాడు ఆడంబరాలకు పోకుండా పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొని అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకుని నియోజకవర్గవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పలు చోట్ల పండ్ల పంపిణీ, పాఠశాలల్లో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అప్సర్, శ్రీనివాస్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అన్వర్, మాజీ కౌన్సిలర్ సమ్మెట సుధీర్, రజిత రెడ్డి, ఈగ దామోదర్, తుమ్మల కుమారస్వామి, తుమ్మల వినోద్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొమ్మాల జాతరకు 14 మంది ఉత్సవ కమిటీ

**గీసుగొండ ప్రభాతవార్త.**



కొమ్మాల లో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి జాతర, బ్రహ్మోత్సవాల నిర్వహణకు ప్రభుత్వం 14 మంది సభ్యులతో నూతన ఉత్సవ కమిటీని నియమించింది. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. దేవాదాయ శాఖ చట్టం-1987లోని సెక్షన్ 15 ప్రకారం ప్రత్యేక ఫెస్టివల్ కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ మార్చి 2 నుంచి మార్చి 9 వరకు బాధ్యతలు నిర్వహించనుంది. ఈ కమిటీ నియామకం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సూచనలతో జరిగినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఆయన మార్గదర్శకత్వంలో జాతరను వైభవంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. కాగా, ఈ 14 మంది కమిటీలో ఈరాటి రవీందర్ రెడ్డిని చైర్మన్‌గా ఎంపిక చేసినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గం అధికార ప్రతినిధి, కాంగ్రెస్ నాయకులు చాడ కొమరారెడ్డి మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. గ్రామస్థులు, యువత, సేవా సంఘాలు జాతర విజయవంతానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

## మృతురాలి కుటుంబానికి కౌన్సిలర్ 50 కిలోల బియ్యం అందజేత

**వర్ధన్నపేట/మార్చి 04 ప్రభాత వార్త**



వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 10వ డివిజన్‌కు చెందిన కొండేటి మైసమ్మ గారు ఇటీవలే మరణించిన విషయం తెలుసుకొని 10వ డివిజన్ కౌన్సిలర్ తుమ్మల అరుణశ్రీధర్ మైసమ్మ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి అనంతరం మానవతా దృక్పథంతో తన వంతు సహాయంగా బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల యాకయ్య, రవీందర్,శ్రీనివాస్,కన్నం కుమారస్వామి, ఎర్ర శ్రవణ్,మధు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కొమ్మాల జాతరలో ప్రభబండ్ల పోటీ ఉత్కంఠ

## ఒకే పార్టీలో రెండు వర్గాలు

## హైడ్రాలిక్ సాంకేతికతతో

## మెరిసిన ప్రభ బండి

**గీసుగొండ, మార్చి 4 ప్రభాతవార్త**

వరంగల్ జిల్లాలోని ప్రసిద్ధ కొమ్మాల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం జాతరలో ఈ ఏడాది ప్రభ బండ్ల పోటీ ఉత్కంఠ రేపింది. జాతర ప్రధాన ఆకర్షణగా నిలిచే ప్రభ బండ్లు ఈసారి రాజకీయ వర్గాల పోటీతో మరింత చర్చనీయాంశంగా మారాయి. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక ప్రభ బండి సిద్ధం కాగా, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వర్గానికి చెందిన వీరగోని రాజకుమార్, అల్లం బాలకిషోర్ రెడ్డి, రడం భరత్ నాయకత్వంలో మరో ప్రభ బండి ఏర్పాటు చేశారు. ఒకే పార్టీలోని రెండు వర్గాలు పోటాపోటీగా బండ్లు నిర్మించడంతో గ్రామంలో రాజకీయ చర్చలు జోరందుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కుమార్తె కొండ సుస్మిత పటేల్ కూడా పాల్గొన్నారు. బండి



ప్రారంభోత్సవం సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ, రాజకీయంగా ఎంత ఎదిగినా గీసుకొండ మండలాన్ని ఎప్పటికీ మర్చిపోనని స్పష్టం చేశారు. "నా రాజకీయ జీవితాన్ని తీర్చిదిద్దింది ఈ మండల పార్టీ కార్యకర్తలే. వారి సహకారంతోనే నేను ఈ స్థాయికి ఎదిగాను. వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ మర్చిపోను. కార్యకర్తల సమస్యల్లో ముందుండి పాల్గొంటాను" అని తెలిపారు. అలాగే తన కుమార్తె సుస్మిత పటేల్ కూడా రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటుందని, ఆమె రాజకీయ ప్రస్థానానికి అందరూ కలిసి సహకరించాలని కోరారు. వాటిలో అల్లం బాలకిషోర్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రభ బండి భక్తుల విశేష ఆదరణ పొందింది. ఆధునిక హైడ్రాలిక్ సాంకేతికతతో నిర్మించిన ఈ బండి ఎత్తు పెరిగే విధంగా ప్రత్యేకంగా డిజైన్ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాత్రివేళ విద్యుత్ దీపాల కాంతుల్లో మెరిసిన ప్రభ బండ్లు జాతర వాతావరణాన్ని మరింత ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దాయి. వేలాదిమంది గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. జాతర నేపథ్యంలో పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టి, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు అమలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించారు. మొత్తం మీద ఈ ఏడాది కొమ్మాల జాతరలో ప్రభ బండ్ల పోటీ ఆధ్యాత్మికతకు రాజకీయ రంగు జతచేసినా, భక్తి ఉత్సాహమే ప్రధానంగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.




## ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా పాఠశాల లో పుస్తకాలు పంపిణీ

**వర్ధన్నపేట/మార్చి 04 ప్రభాత వార్త**



వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు జన్మదినాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మైస సురేష్ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు అనంతరం విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేలా వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులకు 'కెరీర్ గైడెన్స్' పుస్తకాల పంపిణీ చేశారు. పదోతరగతి పూర్తి చేసిన తర్వాత విద్యార్థులు ఏ మార్గాన్ని ఎంచుకోవాలి? ఏ కోర్సులు చదివితే ఎలాంటి ఉద్యోగ అవకాశాలు ఉంటాయి? అనే అంశాలపై సంపూర్ణ అవగాహన కల్పించారు.విద్యార్థులు గ్రామీణ స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని చేరుకోవాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండరి యాకయ్య సహకారంతో ఈ పుస్తకాలను ముద్రించి అందజేశారు.ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు జన్మదినం సందర్భంగా కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడేలా ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుని మరణించడంతో కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

### రూ. 1,05,000 ఆర్థిక సాయం అందజేత

**వర్ధన్నపేట/మార్చి 05 ప్రభాత వార్త**

స్నేహం అంటే కేవలం కలిసి ఆడుకోవడం, చదువుకోవడం మాత్రమే కాదు.. కష్ట కాలంలో తోడుండటమని నిరూపించారు కొందరు మిత్రులు. ఇటీవల అకాల మరణం చెందిన తమ బాల్య మిత్రుడు నాగేల్లి సురేష్ కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆయన స్నేహితులందరూ ఏకమయ్యారు. అనారోగ్యం కారణంగా అకాల మరణం చెందడంతో ఆయన మరణంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ఈ విషయం తెలుసుకున్న తోటి బాల్య మిత్రులందరూ వాట్సాప్ గ్రూపుల ద్వారా చర్చించుకుని, తమ వంతు సాయం అందించాలని నిర్ణయించుకున్నారు. స్నేహితులందరూ కలిసి సేకరించిన రూ. 1,05,000 (లక్షా ఐదు వేల రూపాయలను) ఈరోజు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ నగదును ఇతర కుటుంబ అవసరాల కోసం వినియోగించుకోవాలని కోరారు.మా మిత్రుడు మాతో లేడనే నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నాం. అతని కుటుంబానికి మా వంతు చిన్న సాయం చేశాం. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి ఏ అవసరం వచ్చినా అండగా ఉంటాం అని మిత్రులు ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో దొమ్మటి భానుచందర్, ఆరెల్లి సతీష్, సుదగాని శివకుమార్ కర్ణాటక సంతోష్, అడ్డగట్ల సురేష్ రావు లు ఇతర మిత్రులతో కలిసి నగదును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.



# వెలుగు యూత్ సొసైటీచే అంగన్వాడీ పిల్లలకు కుర్చీలు అందచేత



**రఘునాథపల్లి, మార్చి 4 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి పరిధిలోగల అంగన్వాడీలో దాదాపు 20మంది పిల్లలు ఉండగా వీరికి కూర్చోవడానికి ఇబ్బంది ఉందనీ, కుర్చీలు ఉంటే బావుంటుందని అంగన్వాడీ టీచర్ రజిత కోరారు. చిన్న పిల్లలకు ఉన్న అవసరం గురించి ఆలోచించిన వెలుగు యూత్ సభ్యులలో ఒక్కరైన రఘునాథపల్లిలోని శ్రీసాయి ఎలక్ట్రానిక్స్ యజమాని గండికోట మహేందర్ సానుకూలంగా స్పందించి 20కుర్చీలను పిల్లలు కూర్చోవడానికి అంగన్వాడికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో జి.శివ, వరదాడి కళ్యాణ్, గండికోట సాంబరాజు, రాజు పాల్గొన్నారు.

# సర్పంచ్ పోతుల వెంకటేష్ ఆర్థికసాయం అందచేత



**బచ్చన్నపేట, మార్చి 4 ప్రభాతవార్త :**

మృతుడి కుటుంబానికి సర్పంచ్ పోతుల వెంకటేష్ యాదవ్ ఆర్థికసాయం అందించారు. బచ్చన్నపేట మండలం నక్కవానిగూడెం గ్రామంలో గోదాల అంజయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులను బుధవారం నక్కవాణిగుడెం సర్పంచ్ పోతుల వెంకటేష్‌యాదవ్, ఉప సర్పంచ్, గ్రామ వార్డు మెంబర్లతో కలిసి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ఆపద సమయంలో ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కట్టెలస్వామి, ఉపసర్పంచ్ తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ మాధవి భాస్కర్‌రెడ్డి, బొమ్మిడి దయాకర్‌రెడ్డి, గోదాల యాదగిరి, కృష్ణ స్వామి, జక్కుల విజయ్, గోదాల కృష్ణ, క్రాంతి, సిద్ధులు, పోతుల రవి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ శ్రేణుల పరామర్శ



**దేవరుప్పుల, మార్చి 4 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకుడు కొంగరి శ్రీనివాస్ తండ్రి చంద్రయ్య అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందారు. ఈ నేపథ్యంలో మండల బీఆర్ఎస్ శ్రేణులు చంద్రయ్య భౌతికకాయం సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో మండలపార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం, మాజీ ఎంపీపీ కొల్లూరీ సోమయ్య, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, పాము మోహన్, మేకల సంపత్, ఎండి కాసిం, కౌడగాని అంజయ్య, పులిగిల్ల సుధాకర్, బాషిపల్లి కోటి, కాంటారి సత్యనారాయణ, పిట్టల సోమయ్య, లోనే మహేందర్, దండు నర్సింలు, దండు కొమురయ్య, నాగారపు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పరీక్షప్యాడ్‌లు అందచేసిన ఆర్డీవో



**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి 4 ప్రభాతవార్త :**

స్టేషన్‌ఘన్‌పూర్‌లోని శివునిపల్లి శివారులో ఉన్న ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థినీలకు 50పరీక్ష ప్యాడ్‌లను స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న మాట్లాడుతూ వందఅంతస్తుల భవనం నిర్మించడానికి గట్టి పునాది ఎంత అవసరమో జీవితంలో అత్యున్నత స్థానానికి ఎదగడానికి పదవ తరగతి కూడా అలాంటిదని విద్యార్థులకు బోధించారు. చాలా పేదరికం నుండి వచ్చిన మీరందరూ ఉన్నత లక్ష్యాలతో ఉన్నత జీవితంలో ఉన్నతంగా ఎదగాలని, దానికి చదువు ఒక్కటే మార్గమని, చదువును నిర్లక్ష్యం చేయకుండా ఇతర వ్యసనాలకు లోనుకాకుండా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి చదువును సాధనంగా మలుచుకోవాలని ఉద్బోధించారు. అమ్మాయి చదువు ఇంటికి వెలుగు మాత్రమే కాకుండా సమాజానికి కాగడా లాంటిదని, అందుకే అమ్మాయిలు చదువుకున్న సమాజం చాలా అభివృద్ధి సాధిస్తుందని ఆయన తెలిపారు. పదో తరగతి చదువుతున్న 50మంది విద్యార్థులు వందశాతం పాస్ కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సురేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు బి.వాసు, పార్వతి బాయ్, దశరథ్, సుమలత, చంద్రం, పద్మ, మాన్య, వీరన్న, సుజాత, కల్పన, అనిత, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌శాఖ ఏఎల్ఎంకి ప్రశంసాపత్రం అందచేత

**బచ్చన్నపేట, మార్చి 4 ప్రభాతవార్త :**



వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్న బచ్చన్నపేట ఏఎల్ఎం ఎస్.పరశురాములుకు ఉత్తమ సేవాగుర్తింపు లభించింది. లైన్ మెన్ దివస్ సందర్భంగా టీజీఎన్పీడీసీఎల్ ఆయనకు ప్రశంసాపత్రాన్ని ప్రకటించగా, సెక్షన్ ఆఫీసర్ చేతుల మీదుగా పరశురాములు బుధవారం ఈ పత్రాన్ని అందుకున్నారు. విధినిర్వహణలో ఆయన చూపుతున్న అంకితభావాన్ని అధికారులు అభినందించారు. ఈ పురస్కారం తోటి సిబ్బందికి స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు.

# విద్యుత్ సిబ్బందికి ఘన సన్మానం



**దేవరుప్పుల, మార్చి 4 ప్రభాతవార్త :**


లైన్‌మెన్ దివస్ సందర్భంగా దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి సెక్షన్‌లో పనిచేస్తున్న విద్యుత్ సిబ్బందిని బుధవారం ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏడీఈ అనిల్ మాట్లాడుతూ విద్యుత్ భద్రతను కచ్చితంగా పాటిస్తూ, ప్రమాద రహిత సర్కిల్ అనే లక్ష్యాన్ని సాధించడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. విద్యుత్ భద్రతను మరింత బలోపేతంచేసి ప్రమాద రహిత వాతావరణంలో నిర్మిద్దామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏడిఈ అనిల్, ఏఈ నర్సింహులు, ఎస్ఎల్ఐ, ఎల్ఐ, ఎల్ఎం, ఏఎల్ఎం, జేఎల్ఎం, కట్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## రాజ్యసభలో మాదిగల వర్గానికి సీటు కేటాయించాలి

## - డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతికి వినతి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

రాజ్యసభలో మాదిగల వర్గానికి ఒక సీటు కేటాయించాలని కోరుతూ డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, పీసీసీ సభ్యులు లక్ష్మీనారాయణ నాయక్‌లకు బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కి తెలియజేయాలని వారు అభ్యర్థించారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించినడీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీ నారాయణ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ప్రతీఒక్కరికి సమాన న్యాయం చేస్తుందని, గత ఎన్నికల్లో బీసీవర్గానికి ఇచ్చిన మాటను పాటిస్తూ సీట్లు కేటాయించామని తెలిపారు. అదనంగా ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన తనకు డీసీసీ అధ్యక్షురాలిగా అవకాశం కల్పించడం ద్వారా సామాజిక న్యాయం చేస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌పార్టీ ఏకైకపార్టీగా ఈ విధంగా సామాజిక న్యాయం చేస్తున్నదని వారు స్పష్టంచేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు చేసిన అభ్యర్థనను టీపీసీసీ, ఏఐసీసీ దృష్టికి తీసుకెళ్తానని వారు హామీఇచ్చారు.

## ఆరవరోజు ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

## - పరీక్షలకు 85మంది విద్యార్థుల గైర్హాజరు

## - డీఐఈఓ కె.జితేందర్‌రెడ్డి

**జనగామ టౌన్, మార్చి 4 ప్రభాతవార్త :**

జనగామ జిల్లావ్యాప్తంగా ఆరవరోజు ఇంటర్మీడీయట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 16 పరీక్షా కేంద్రాలలో ఆరవరోజు రెండవ సంవత్సరం జనరల్ 3118మంది విద్యార్థులకు గాను 42మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 3076 (98.65శాతం) విద్యార్థులు హాజరయ్యారన్నారు. అదేవిధంగా ఒకేషనల్ గ్రూపుకు సంబంధించి మొత్తం 931మంది విద్యార్థుల హాజరుకు గాను 43మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 888 (95.38శాతం)మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. జనరల్, ఒకేషనల్ మొత్తం విద్యార్థులు 4049మంది విద్యార్థులకు గాను 85మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, మొత్తం 3964 (97.9శాతం)మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని డీఐఈవో తెలిపారు. జనగామలోని పలు పరీక్షా కేంద్రాలను డీఐఈఓ కె.జితేందర్ సందర్శించి పరిశీలించగా, డెక్ సభ్యులు కె.సునంద వి.శేఖర్ నర్మెటలోని పరీక్ష కేంద్రంను సందర్శించారు. ఫ్లయింగ్‌స్క్వాడ్ జిల్లా వ్యాప్తంగా పలు సెంటర్లు సందర్శించారు. బోర్డ్ అబ్జర్వర్లు స్టేషన్‌ఘన్‌పూర్‌లోని కొన్ని పరీక్షాకేంద్రాలను సందర్శించి రెండవ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని డీఐఈవో తెలిపారు.

## బాధిత కుటుంబానికి 2.5లక్షల ఎల్ఓసీ అందచేత

**బచ్చన్నపేట, మార్చి 4 ప్రభాతవార్త :**



బచ్చన్నపేట మండలం పోచన్నపేటకు చెందిన ప్రేమానంద్ అరుదైన వ్యాధి(కాళ్లల్లో బ్లడ్ క్లాటింగ్) సంబంధిత వ్యాధితో బాధ పడుతూ అనారోగ్యానికి గురయ్యారు. ఈసందర్భంగా చికిత్సకోసం పెద్ద మొత్తంలో డబ్బులు అవసరం పడగా విషయాన్ని కాంగ్రెస్ రాష్ట్రనాయకులు నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన వారు రూ.2.5లక్షల ఎల్ఓసీని మంజూరు చేయించి బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందించి మానవత్వం చాటుకున్నారు.

## మొగుళ్ళపల్లిలో ఘనంగా జాతీయ లైన్మెన్ దివాస్

**వినియోగదారులకు విద్యుత్ సేవలందించడంలో లైన్మెన్ ల పాత్ర అత్యంత కీలకం**

**మొగుళ్ళపల్లి విద్యుత్ ట్రాన్స్ కో ఇంచార్జీ ఏఈ సంజయ్**

మొగుళ్లపల్లి, మార్చి 04 , ప్రభాత వార్త:



వినియోగదారులకు నిరంతరం విద్యుత్ సేవలు అందించడంలో లైన్మెన్ ల పాత్ర అత్యంత కీలకమని మొగుళ్ళపల్లి విద్యుత్ ట్రాన్స్ కో ఇంచార్జీ ఏఈ సంజయ్ అన్నారు. బుధవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రంలో సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, డీఈ పాపిరెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ ట్రాన్స్ కో ఇంచార్జీ ఏఈ సంజయ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ లైన్మెన్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి అంకితభావంతో పనిచేస్తున్న లైన్మెన్ లకు జాతీయ లైన్మెన్ దివాస్ శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు, వినియోగదారులకు 24 గంటల పాటు విద్యుత్ సేవలందించేందుకు లైన్మెన్ ల పాత్ర ఎంతో కీలకమని, చలి, ఎండ, వాన కాలాలను లెక్క చేయకుండా వినియోగదారులకు నిరంతర విద్యుత్ సేవలందించడమే వారు లక్ష్యంగా పనిచేస్తారన్నారు. అనంతరం లైన్మెన్ లను , ఏఎల్ఎంలను , ఆర్టిజన్ కార్మికులను , అన్ మ్యాన్డ్ కార్మికులను , స్పాట్ బిల్డర్లను శాలువాలతో ఘనంగా సత్కరించి, వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ యాదగిరి, లైన్ ఇన్స్పెక్టర్లు గుగులోతు శ్రీనివాస్ నాయక్, దశరథం, లైన్మెన్లు మచ్చ సత్యం, రేణికుంట్ల శ్రీనివాస్, అనిల్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## చిట్యాలలో ఘనంగా హోలీ సంబరాలు

చిట్యాల , మార్చి 4 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో హోలీ సంబరాలు బుధవారం ఘనంగా జరిగాయి. యువకులు, మహిళలు, చిన్నారులు కేరింతలు కొడుతూ హోలీ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగులు చల్లుకుంటూ ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై శ్రావణ్ కుమార్, ఏఎస్ఐ సమ్మిరెడ్డి ల ఆధ్వర్యంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, ప్రెస్ క్లబ్ నాయకులు హోలీ ఉత్సవాల్లో పాల్గొని ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కటుకూరి మొగిలి, ప్రధాన కార్యదర్శి గజనాల మహేందర్, నాయకులు ఆకుల హరీష్, బుర్ర చక్రపాణి, గుర్రపు చందు, కోడెల సదానందం, చింతకింది శ్రీనివాస్, ధనుంజయ, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్, నాయకులు హరికృష్ణ, పాండ్రాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్, కాంగ్రెస్ నాయకులు చిలుకల రాజ కొమురయ్య, గుర్రపు తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేసు నమోదు

మొగుళ్లపల్లి, మార్చి 04 , ప్రభాత వార్త:

మండలంలోని కోర్కిశాల గ్రామంలో ఇద్దరు వ్యక్తుల పై ఎస్ సి అట్రాసిటి కేసు నమోదు కాగ బుధవారం డిఎస్ పి సంపత్ రావు విచారణ చేపట్టారు. ఎస్.ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం కోర్కిశాల గ్రామానికి ఓ దళిత మాల వర్గానికి చెందిన మహిళా గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులకు వెళ్ళింది. అదే గ్రామానికి చెందిన ఓ బిసి సామాజిక వర్గానికి చెందిన మహిళా పని ప్రదేశంలో సదరు దళిత మహిళను కులం పేరుతో దూషించింది. దీంతో పని ప్రదేశం నుండి ఇంటికి వచ్చిన దళిత మహిళా మరునాడు ఉదయం గ్రామ పెద్దల సమక్షంలో జరిగిన విషయాన్ని తెలుపుతుండగా బిసిమహిళా ఆమె భర్త ఇద్దరు పెద్ద మనుషుల ముందే పలుమార్లు కులం పేరుతో దుషిస్తూ, అసభ్యకరమైన మాటలను మాట్లాడతూ బౌతిక దాడులకు దిగారు. కులం పేరుతో దూషించి, దాడికి పాల్పడిన వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మహిళా ఇచ్చిన పిర్యాది మేరకు కేసు నమోదు చేసి డిఎస్ పి అధ్వర్యంలో కేసు పై గ్రామమంలో విచారణ జరపడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలకు వేలంపాట

భూపాలపల్లి రూరల్, మార్చి 04, ప్రభాతవార్త:

ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ కాటారం, పరిధిలో వేర్వేరు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను ఈనెల 5వ తేదీన ఉన్నది ఉన్నట్లుగా వేలం వేయబడును. ఈ వాహనాల వేలంలో పాల్గొనే వారు ధరావత్తుగా 50!! సొమ్మును ముందస్తుగా చెల్లించి, మిగిలిన సొమ్మును వాహనం పొందిన తరువాత అదే రోజు వెంటనే చెల్లించవలెను . తుక్కు వాహనాలను కట్ చేసి మాత్రమే తీసుకొనవలెను. వేలంలో వాహనం తీసుకున్న వారు బిళిగి ని కూడా చెల్లించవలసి ఉంటుంది. వాహనాల వేలం తేదీ: 05032026 ఉదయం 11:00 గం++లకు, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్, భూపాలపల్లి జిల్లా వారి ఆధ్యర్యంలో జరుపబడును. ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బాదావత్ కిష్టయ్య తెలిపారు..

## అరైవ్ అలైవ్ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

**కాటారం డీఎస్పీ ఏ. సూర్యనారాయణ**

**ఆధ్వర్యంలో 150 మంది డ్రైవర్లకు కంటి పరీక్షలు**

కాటారం, మార్చి 4, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ చేపట్టిన అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా ప్రచారంలో భాగంగా బుధవారం కాటారం మండల కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కాటారం డీఎస్పీ ఏ. సూర్యనారాయణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఆటో మరియు లారీ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సూర్యనారాయణ మాట్లాడుతూ.. డ్రైవర్ల ఆరోగ్య పరిస్థితి, ముఖ్యంగా కంటి చూపు సరిగ్గా లేకపోవడం వల్ల రహదారులపై ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అందుకే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి డ్రైవర్ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షిత ప్రయాణాన్ని అందించాలని ఆయన సూచించారు. ఈ శిబిరంలో సుమారు 150 మంది ఆటో మరియు లారీ డ్రైవర్లు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సీఐ ఈ. నాగార్జున రావు, ఎస్సై ఏ. శ్రీనివాస్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. పరీక్షలతో పాటు డ్రైవర్లకు సీట్ బెల్ట్ ధరించడం, హెల్మెట్ వాడకం మరియు అతివేగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. కంటి చూపు లోపాలు ఉన్న డ్రైవర్లకు తదుపరి చికిత్స కోసం తగిన సూచనలు అందించారు. పోలీసుల చొరవతో నిర్వహించిన ఈ సామాజిక కార్యక్రమాన్ని స్థానిక వాహనదారులు మరియు ప్రజలు అభినందించారు.

## ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు పుట్టిన రోజు సందర్భంగా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేసిన నాయకులు

వర్ధన్నపేట/మార్చి 4 ప్రభాత వార్త

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు పుట్టినరోజు వేడుకలను బుధవారం పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తూళ్ల రవి ఆధ్వర్యంలో రోగులకు, సిబ్బందికి పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీపాద సతీష్, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా క్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పేదల పెన్నిధిగా పేరుగాంచిన ఆయన పుట్టినరోజున ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. పులి శ్రీనివాస్, సూపరడెంట్ నర్సింహా స్వామి, అంజయ్య, ఎస్.సి సెల్ అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.




జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## విద్యుత్తు సరఫరాలో లైన్ మెన్ ల పాత్ర శ్లాఘనీయం

**ఏడిఈ సుందర్ కుమార్**

చిట్యాల మార్చి 4 ప్రభాతవార్త :



వినియోగదారులకు విద్యుత్తు సరఫరాలు సక్రమంగా అందించడంలో లైన్ మెన్ ల పాత్ర శ్లాఘనీయమని ట్రాన్స్కో ఏ డి ఈ సుందర్ కుమార్ అన్నారు. ట్రాన్స్ కో సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి, డి ఈ పాపిరెడ్డి ఆదేశాల మేరకు ట్రాన్స్ కో ఏ ఈ డి సుందర్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జాతీయ లైన్ మెన్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వినియోగదారులకు విద్యుత్ సరఫరాలను నిరంతరం అందించడంలో లైన్ మెన్ లు కీలకంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. వారి సేవలను కొనియాడారు. అనంతరం ఏ ఎల్ ఎమ్ లు, ఆర్టిజన్ కార్మికులను, ఆన్ మాండ్, కార్మికులను శాలువాలతో ఘనంగా సత్కరించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సబ్ ఇంజనీర్లు, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్ మెన్ లు, అసిస్టెంట్ లైన్మెన్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## గురువుల దీవెనలు.. స్నేహితుల జ్ఞాపకాలు

**మోడల్ స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు**

**ముఖ్య అతిథిగా జబర్దస్త్ జీవన్**

మొగుళ్లపల్లి, మార్చి 04 , ప్రభాత వార్త:



మండలంలోని కోర్కిశాల మోడల్ స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ హాస్యనటుడు జబర్దస్త్ జీవన్ హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ తాళ్లపెల్లి రాకేష్ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని, ఐదు సంవత్సరాల పాటు పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు తమ అనుభవాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ముఖ్య అతిథి జబర్దస్త్ జీవన్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, లక్ష్యసాధనకు పట్టుదల, క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని తెలిపారు. చివరగా, పదవ తరగతి విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. తోటి విద్యార్థులు, పాఠశాల సిబ్బంది మరియు ఉపాధ్యాయుల సమక్షంలో ఈ వేడుక అత్యంత ఆనందకరమైన వాతావరణంలో ముగిసింది

## ఘనంగా పెద్దమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు

చిట్యాల, మార్చి 4 ప్రభాతవార్త:



ముదిరాజ్ సంఘం చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి పదవ వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ తౌటం లక్ష్మీ మ్రఅంతయ్య దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా పెద్దమ్మతల్లి చూడాలని వేడుకున్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ మండల సంఘం నాయకులు, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 19వ వార్డులో ఘనంగా హోలీ సంబురాలు

### -వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణాజ్ఞానేశ్వర్

మహబూబాబాద్ టౌన్, మార్చి4, ప్రభాతవార్త:



హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మున్సిపాలిటి పరిధిలోని 19వ వార్డులో వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణాజ్ఞానేశ్వర్ స్థానిక మైత్రి ఆసుపత్రిలో సుచిత్రబాలునాయక్ ఆధ్వర్యంలో హోలీ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని కేరింతలు కొడుతూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నాపెద్ద తారతమ్యం లేకుండా అందరు రంగులు చల్లుకొని నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా సుచిత్రబాలునాయక్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం పట్టణ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిదిరాల శరత్, సుమన్, ఆసోఫా లద్దూ, గర్రెపెల్లి ఉపేందర్, సతీష్, హైమాగార్డెన్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా సంఘాల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## కమలాకర్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

చిన్నగూడూరు, మార్చి4, ప్రభాతవార్త:



ఉమ్మడి వరంగల్ జిల్లా సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం చిన్నగూడూరు మండలకేంద్రంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ప్రజాప్రతినిధులు, ఆయా కుల, ప్రజా సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యలపై ముందుండే ప్రజా నాయకుడు కమలాకర్ మండలంలో తనదైన ముద్ర వేసుకున్న బలమైన బీసీ నాయకుడు అని పలువురు కొనియాడారు. మండలపార్టీ పార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, బిక్కునాయక్, నగేష్, బత్యం రమేష్, రాజు, రవి, యాకన్న, అనిల్, చిత్తారి సోమన్న, సుమన్, వీరన్న, శంకరయ్య, శ్రీనివాస్, రామచంద్రు, గణేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్‌మెన్‌ల సేవలు వెలకట్టలేం

### -విద్యుత్ ఏఈ సుమన్

బయ్యారం, మార్చి4, ప్రభాతవార్త:

లైన్‌మెన్‌ల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం బయ్యారం మండలం కొత్తపేట సబ్‌స్టేషన్‌లో విద్యుత్‌శాఖ ఏఈ సుమన్ ఆధ్వర్యంలో లైన్‌మెన్‌ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. లైన్‌మెన్‌ల విధులు, బాధ్యతలు తెలియజేసుకుంటూ కాలానికి అతీతంగా వినియోగదారులకు సేవలు అందించడానికి విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న లైన్‌మెన్‌లను, ఇతర సిబ్బందిని ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ సందీప్, వీరభద్రం, ఉపేందర్, నరేందర్, సాగర్, అశోక్, అనిల్ బాబు, శంకర్, సురేష్, శ్రీనివాస్, వెంకన్న, సురేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## హైమా గార్డెన్‌లో హోలీ సంబురాలు

మహబూబాబాద్ అగ్రికల్చర్, మార్చి4, ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని హైమాగార్డెన్ వాసులు హోలీ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా అందరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు చెప్పుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ వేడుకల్లో ముదిగొండ విశ్వనాథం, ఆళ్ల వెంకటేశ్వర్లు, ముక్క లక్ష్మణరావు, వంకాయలపాటి లెనిన్‌బాబు, జంగిలి రాఘవేంద్రరావు, జనార్దన్ రెడ్డి, శ్రీనివాసరావు, రాధాకృష్ణ, వెంకటేశ్వర్లు యాదవ్, జయప్రకాష్ లోయ, వీరభద్రం, వెంకటేశ్వర్లు, జానకిరామ్, సాయి, శ్రీధర్, జశ్విత్, హైమాగార్డెన్ కుటుంబ సభ్యులు పాల్గొని హోలీ పండుగను జరుపుకున్నారు.

## సింగరంలో ఘనంగా హోలీ సంబరాలు

బయ్యారం, ప్రభాత వార్త, మార్చి 4.



బయ్యారం మండలం సింగారం గ్రామంలో బుధవారం హోలీ సంబరాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో పిఆర్ టియూ మండల అధ్యక్షులు మోహన్ నాయక్ పాల్గొన్నారు. గ్రామంలోని బిఆర్‌ఎస్ శ్రేణులు, యువకులు, రైతులు, విద్యార్థులు ఒకరికొకరు రంగులు చల్లుకున్నారు. ఈ వేడుకల్లో సింగారం మాజీ సర్పంచ్ బానోత్ కోటి మాట్లాడుతూ హిందూ పురాణ కథ ప్రకారం చెడుపై మంచి గెలిచిన దానికి సంకేతం హోలీ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గుగులోత్ రజిత, ముఠామేస్త్రి గూగుల్ కమ్లి, చిన్ని, రాజమ్మ, సుగుణ, పద్మ హోలీ వేడుకల్లో ఉల్లాసంగా పాల్గొన్నారు.

## వైభవంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జన్మదిన వేడుకలు

వర్ధన్నపేట/మార్చి 04 ప్రభాత వార్త



నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజా సంక్షేమమే ఊపిరిగా పనిచేస్తున్న వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆయన స్వగృహంలో మండల నాయకులు, పార్టీ ఎమ్మెల్యేను కలిసి తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు మాట్లాడుతూ, కేఆర్ నాగరాజు కేవలం ఒక ఎమ్మెల్యే మాత్రమే కాదని, నియోజకవర్గ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఒక విజన్ ఉన్న నాయకుడని కొనియాడారు. పదవుల కోసం కాకుండా, నిత్యం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, వర్ధన్నపేటను ఆదర్శ నియోజకవర్గంగా మార్చడమే ధ్యేయంగా ఆయన పరితపిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, పోశాల వెంకన్న, మరుపట్ల సాయి, యువజన కాంగ్రెస్ నాయకులు కుల్లా యాకాంతం, ల్యాబర్తి ఉపసర్పంచ్ గంగరాజు, సదానందం తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఏటిడిఓ

బయ్యారం, మార్చి4, ప్రభాతవార్త:



బయ్యారం మండలం ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలను కొత్తగూడ ఏటిడిఓ భాస్కర్ బుధవారం తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. అనంతరం పదోవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ఉచిత ప్రీ-ఫైనల్ పరీక్షలను పరిశీలించి విద్యార్థుల పురోగతిపై ఆరా తీశారు. ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి తుది పరీక్షలకు విద్యార్థులను మెరుగ్గా సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం స్టోర్ రూం, టాయిలెట్స్, పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ బి.శోభన్‌బాబు, వార్డెన్ లాలయ్య, ఎస్‌సిఆర్‌పి భద్రు, రవి, పి.డి వాలు, కృష్ణవేణి, తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగడ్డలో శివలింగాన్ని తాకిన సూర్యకిరణాలు

బయ్యారం, మార్చి4, ప్రభాతవార్త:



బయ్యారం మండలం కోటగడ్డ గ్రామంలో కొలువైన శ్రీ కంఠమహేశ్వర ఆలయంలోని గర్భగుడిలోకి ప్రవేశించిన సూర్యకిరణాలు శివలింగాన్ని తాకాయి. సూర్యకిరణాలు శివలింగానికి అభిషేకం చేసినట్టుగా కనువిందు చేశాయి. ఈ అద్భుత దృశ్యాన్ని చూసిన గ్రామస్థులు చంద్రగ్రహణం ఏర్పడిన మరుసటి రోజే ఇలా జరగటం ఆశ్చర్యంగా ఉందని తెలిపారు. ఈ విశేషాన్ని పురస్కరించుకొని ఆలయంలో భక్తులు శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఘట్టాన్ని భక్తులు సెల్‌ఫోన్‌లలో ఫొటోలు, వీడియోలు తీసి సోషల్‌మీడియాలో పెట్టడంతో వైరల్‌గా మారాయి.

## ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

మహబూబాబాద్ టౌన్, మార్చి4, ప్రభాతవార్త:

మహబూబాబాద్ పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల గుమ్ముదూరు, జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల కంకరబోర్డులను బుధవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ తనిఖీ చేశారు. వసతి గృహంలోని పరిసరాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. పిల్లలతో స్వయంగా మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. రానున్న పరీక్షల నేపథ్యంలో ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఆయన వెంట జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం ఉన్నారు.



# చంద్రగిరి గుట్టలపై కొలువైన చెన్నకేశవ స్వామి మొదలైన బ్రహ్మోత్సవాలు

దామెర మార్చ్ 4,(ప్రభాత వార్త

దామెర మండలం కోగిల్వాయి గ్రామ శివారులోని చంద్రగిరి గుట్టల్లో కొలువైన శ్రీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు హోలీ తో మొదలై సంక్రాంతితో ముగుస్తుంది. బుధవారం రోజు ప్రత్యేక పూజలు నిర్వహించి బ్రహ్మోత్సవాలు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా బీజేపీ భద్రాది కొత్తగూడెం జిల్లా ఇంచార్జీ, రెడ్ క్రాస్ ఛైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్



రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి గ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, భక్తులందరూ స్వామివారిని దర్శించుకుని సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చుక్క వనిత మహేందర్, ఆలయ అధ్యక్షులు పెరుగు కుమారస్వామి, ఛైర్మెన్ రమాకాంత్,వైస్ చైర్మన్ పున్నం వేణు, డైరెక్టర్ గన్ను సతీష్, పాలకుర్తి శ్రీనివాస్, పెరుగు స్పందన, పున్నం చందు ,పెరుక శ్రీను ,గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జడ్పీ సీఈవో

ఆత్మకూరు ప్రభాత వార్త 4,

ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయాన్ని హనుమకొండ జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి బి.శేషాద్రి బుధవారం నాడు ఆకస్మిక తనిఖీ చేశారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆత్మకూరు మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై చర్చించారు త్వరలో జరగబోయే ప్రజా



పాలనపై సిబ్బంది సిద్ధంగా ఉండాలని 15వ ఆర్థిక సంఘ నిధులతో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయించాలని ఆదేశించారు చేయూత పెన్షన్ల లబ్ధిదారులకు నెలనెలా అందుతున్నాయని ఆరా తీశారు కార్యాలయ సిబ్బందికి తగిన సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం శ్రీనివాసరెడ్డి కార్యాలయ పర్యవేక్షకులు ,ఏ వసంతారం మండల పంచాయతీ అధికారి కే యోగిత, ఏపీవో రాజిరెడ్డి పాల్గొన్నారు.

# ప్రముఖులను కలిసిన కుడా చైర్మన్

మార్చి 04, (ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు మరియు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నేడు పలువురు ప్రముఖులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు జన్మదినం సందర్భంగా నాగరాజు ను కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి చాహత్ బాజపేయ్ ఐఏఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ మాట్లాడుతూ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆధ్వర్యంలో జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే కుడా అభివృద్ధికి తన శక్తి లేకుండా చేయకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.





# రెండోరోజు హోలీ సంబురాలు

గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త

మండలంలో బుధవారం కూడా హోలీ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో హోలీ వేడుకల సందడి కనిపించింది. ఈనెల 2న రాత్రి కామదహనం



తర్వాత ఆ తెల్లవారి పౌర్ణమి రోజు హోలీ వేడుకలు జరుపుకోవాల్సి ఉండగా చంద్రగ్రహణం కారణంగా ఆరోజు ఆ వేడుక జరుపుకోవద్దని కొందరు, జరుపుకోవచ్చని కొందరు పంచాంగకర్తల పేరుతో సామాజిక మాధ్యమాల్లో పరస్పర విరుద్ధ ప్రచారం జరగడంతో హోలీ పండుగ విశయంలో ప్రజలు సందిగ్దానికి గురయ్యారు. అయితే చాలా వరకు ఈనెల 3ననే హోలీ సంబురాలు జరుపుకోగా బుధవారం కూడా ఈ వేడుక జరుపుకున్నారు. గూడూరు బస్టాండ్ సెంటర్‌లో యువకులు డిజె సౌండ్స్ మధ్య రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేసారు. ప్రధాన రహదారిపై తిరుగుతూ అందరితో హోలీ ఆడారు. పలు గ్రామాల్లో కూడా బుధవారం హోలీ సందడి కొనసాగింది.

# కంచ ఐలయ్యను కలిసిన కురుమ నేతలు

గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాలో బుధవారం పర్యటించిన ప్రొఫెసర్ కంచ అయిలయ్యను జిల్లా కురుమ సంఘం నాయకులు పలువురు



మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి తమ సంఘ కార్యకలాపాల గురించి వివరించారు. కురుమలను ప్రభుత్వం ఆదుకునే విధంగా తన వంతు కృషి చేయాలని కోరారు. జిల్లా కురుమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వీర అశోక్, ఏర ముత్తయ్య, నెల్లికుదురు అధ్యక్షుడు కోరె శ్రీనివాస్, మండల నాయకులు మండల మల్లేష్, కోరె కుమారస్వామి, పోతరాజు రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పరాభవ నామసంవత్సర పంచాంగ ఆవిష్కరణ

ధర్మసాగర్ మార్చి 4 (ప్రభాతవార్త ):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల్ క్యాతంపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ నవనాగ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం లో జాగర్లపూడి వీరభద్ర శర్మ ఆధ్వర్యంలో బుధవారం ఉదయము 8 గంటలకు గ్రహణ శాంతి, నవనాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి విశేషాభిషేకం మరియు రాహు కేతు పూజ నిర్వహించి శ్రీ పరాభవ నామసంవత్సర పంచాంగము ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ వేయి స్తంభాల దేవాలయం ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ తెలంగాణ బ్రాహ్మణ సంఘం సమైక్య మొత్కూరి రామేశ్వర్,శ్వేతార్క మూల గణపతి దేవస్థానం సిద్ధాంతి సాయి శర్మ ,టక్కర్స్ రఘు ,గంట సీతారామారావు, శ్రవణ్ కుమార్ రెడ్డి రమణారెడ్డి,ఎంపీడీవో అనిల్, గ్రామ పురోహితులు అర్చకులు ఆలయ చైర్మన్ గంట పవన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.






# కుటుంబాన్ని పరామర్శ

నెల్లికుదురు,మార్చి 4,ప్రభాతవార్త

మండలం లోని నర్సుల గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద నరసయ్య కుమారుడు పెదగాని నరేష్ జాండీస్



పోరాడుతూ బుధవారం తుదిశ శ్వాస విడిచారు విషయాన్ని తెలుసుకుని ఆ కుటుంబాన్ని డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ పరామర్శించి, పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి గుట్టయ్య, యుగేందర్ గౌడ్, దుర్గ భవాని తండా సర్పంచ్ వీరన్న నాయక్, ఏఎంసి డైరెక్టర్ కాలేరు మల్లేశం, నవీన్, నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వెలుగుమట్ల బాధితులను ఆదుకోవాలి

గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త

ప్రభుత్వ చర్యల వల్ల ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇళ్లు కోల్పోయిన పేదలను ఆదుకోవాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న డిమాండ్ చేసారు. మండలంలోని మచ్చర్ల గ్రామంలో బుధవారం జరిగిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక



సంవత్సరాలుగా పేద ప్రజలు అక్కడ గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తుండగా ప్రభుత్వం వారిని అక్కడి నుండి బలవంతంగా ఖాళీ చేయించి నిలువ నీడ లేకుండా చేసారని ఆరోపించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టించి ఇవ్వాలని కోరారు. గత వానకాలంలో భారీ వర్షాల కారణంగా సంభవించిన పంట నష్టానికి ప్రభుత్వం రైతులకే నేటి వరకు నష్టపరిహారం ఇవ్వనందున వెంటనే వాటిని చెల్లించాలని డిమాండ్ చేసారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో రెండు నెలల పసిపాప మృతికి కారకులైన బాధ్యులను శిక్షించి ఆ పాప కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ఈనెల 12న వరంగల్ జరిగే ఎంసిపిఐయు రాష్ట్రస్థాయి విస్తృతస్థాయి సమావేశానికి తరలిరావాలని కోరారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడులను ఖండించాలని, యుద్ధం కారణంగా ఆర్థిక సంక్షోభం ఏర్పడి పేద ప్రజలపై ఆ ప్రభావం పడే పరిస్థితి ఉందని, నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు బందెల వీరస్వామి, ఈసం రామయ్య, కటకం బుచ్చిరామయ్య, ఈసం వెంకటనర్సు పాల్గొన్నారు.




# ప్రజా పాలనలో ఆదివాసుల పై పారెస్ట్ అధికారులను ఉసిగొల్పడం సిగ్గు చేటు.తుడుందెబ్బ.

*కొత్తగూడ మార్చి 04 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రము లోని ఆదివాసుల ఆ దీనం లో ఉండబడిన భూములను లాక్కోవడం కోసం, అటవీ శాఖ అధికారులను ఉసిగులిపి ఆదివాసుల పై దాడులు చేయిస్తూ,భయ బ్రాంతులకు గురిచేస్తూ,జేసీబీ లు డోజర్లు, ఇంకా ఇతర వాహనాలతో భూముల్లో గోతులు తీయడం లాంటి వికృతమైన, చేష్టలు చేయించడం సిగ్గుచేటని ఆదివాసీ హక్కుల పోరాట సమితి,తుడుందెబ్బ రాష్ట్ర కార్య నిర్వణ అధ్యక్షులు ఆగబోయిన రవి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రములో మొదటి గా ములుగు ఏజెన్సీ ఎస్టి నియోజకవర్గంలోని, కాల్వపల్లి, వెంగ్లాపూర్, కొండాయి, గోనె పల్లి, ఇంకా ఇతర లోతట్టు ఆదివాసీ గూడెల్లో అటవీ హక్కుల పత్రాలు లేని భూములను స్వాధీనం చేసుకుంటామని అటవీ శాఖ అధికారులు కేవలం అటవీ పై హక్కు కల్గిన ఆదివాసీ రైతుల ఆదీనం లో ఉండబడిన భూముల లో మాత్రమే ఈ దుచర్య కు ఒడికట్టడం, ఐదో షెడ్యూల్ ప్రాంతం లో అక్రమంగా ఉంటున్న వలస వాద ఆదివాసేతరుల భూముల జోలికి వెళ్లకుండా ఈ వికృతమైన పనిని ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభం చేయడం ఇంకా విచారం అని, ప్రతి పక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు, పోడురైతుల పక్షాన నిలబడినట్లు, మొసలి కన్నీరు కార్చి, గత బి ఆర్ ఎస్ దోపిడీ పార్టీ ప్రభుత్వం మాదిరిగానే,నయవంచన చేస్తూ నమ్మించి ఆదివాసుల గొంతు కోయడం కోసం తన ప్రణాళిక ను సిద్ధం చేసి గుట్టు చప్పుడు కాకుండా, ఆదివాసీ పోడు రైతుల పై అంతర యుద్ధానికి సిద్ధమైన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కు ఆదివాసీల పై ఇలాంటి కుయుక్తులు,చేయడం అలవాటుగా మారిందని ఇందుకు మానని గాయమైన ఇంద్రవెల్లి లో స్థూపం, పోరాటం సాక్షమని, రాజనీతి లేని దోపిడీ పాలక వర్గ రాజకీయ పార్టీలన్నీ, బహుళ జాతి కంపెనీల కు అటవీ భూములను తాకట్టు పెట్టేందుకు, ఆదివాసుల, పై దమణ కాండ కు, దిగడం పరిపాకుల నైజమని ఈ ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర వ్యాప్తంగా ఉండబడిన ఆదివాసుల భూములను లాక్కోవడం కోసం అటవీ శాఖ ఆధ్వర్యంలో అనేక రకాల అదునాతన మైన మేజర్ మెట్ యంత్రాలు యాపుల ను సృష్టించి, సాగు భూములను సాగులేని భూములు గా చిత్రి కరించి , ఆదివాసుల భూములను దోపిడీ చేయడం కోసం అంతా సిద్ధం చేసి ఈ కుట్ర పూరితమైన విధానాలను అ వలంభించడం కోసం, దీనిని ఆదివాసీ రైతులు, ప్రజలు ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్య వాదులు, విప్లవ పార్టీలు, బుద్ధి జీవులు, ఆదివాసులపక్షాన నిలబడి తిరుగు బాటు కు సిద్ధం కావాలని, ఆదివాసుల అదీనం లో ఉండబడిన, భూములకు హక్కు పత్రాలు కల్పించి, ఆదివాసులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## పెండింగ్ లో ఉన్న ఆర్ వో ఏఫ్ ఆర్ పత్రాలు వ్వాలి

*కొత్తగూడ మార్చి 04 ప్రభాత వార్త :*

ఎలక్షన్ సమయంలో అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రం లో ఉన్న ఆదివాసీలకు పోడు భూమి సమస్యలు ఐ టీ డీ ఏల బలోపేతం, గిరిజన యువతీ యువకులకు ఉపాధి అవకాశలు కల్పిస్తామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్నఆర్ ఓ ఎఫ్ ఆర్ ఇవ్వాలని తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూర్క యాదగిరి, మండల అధ్యక్షులు పూనం సందీప్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో వారు మాట్లాడుతూ ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలను అర్హులు అయిన ఆదివాసీలకు సర్వే నిర్వహించి పట్టాలు ఇవ్వాలని, ఇటీవల తెలంగాణ ర్నాష్ట్ర లో అటవీ శాఖ అధికారులు ఆదివాసీ పోడు సాగు దారులపై దాడులు చేస్తూ ఆదివాసీల అధీనంలో ఎన్నో ఏళ్లుగా సాగులో ఉన్న భూములను లక్కోవడం మానుకోవాలన్నారు. ఐ టీ డీ ఏ లను బలోపేతం చేసి 29 శాఖలలో ఉన్న ఖాళీలను నిరుద్యోగులు అయిన ఆదివాసీ యువతీ యువకులతో భర్తీ చేయాలనీ డిమాండ్ చేశారు. ఉమ్మడి కొత్తగూడ మండల పరిధిలో ఏర్పాటు చేసిన మొక్కల కొనుగోలు కేంద్రాలో రైతులు వేసిన మొక్కలకు గత 2 నెలలుగా డబ్బులు పడక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి సొసైటీ లో మొక్కలు పోసిన రైతులకు డబ్బులు విడుదల చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్క యాదగిరి, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కొత్తగూడ పూణేం సందీప్ కుమార్, తుడుం దెబ్బ నాయకులు కల్తీ వీర స్వామి (బొట్టు), కంగాల వెంకన్న పాల్గొన్నారు.




# అధ్వాన్నంగా మారిన బిటి రోడ్డు

## ఆర్అండ్‌బి అధికారుల పట్టింపేది

*గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త*

తారు రోడ్డు అధ్వాన్నంగా మారి వాహనదారులకు నరకం చూపుతున్నా పట్టించుకోని దైన్యస్థితి మండలంలో నెలకొని ఉంది. రెండు పట్టణాలను కలిపే ఈ ప్రధాన రహదారి గూడూరు–బొల్లెపెల్లి మధ్య పలు చోట్ల పూర్తిగా దెబ్బతిని ఇది బిటి రోడ్డేనా అనిపించేలా తయారైనా పట్టించుకునే వారు లేకుండా పోయారు. రోడ్డు ఇలా అధ్వాన్నంగా మారి రోజులు, నెలలు గడుస్తున్నా ఆర్అండ్‌బి అధికారులు మాత్రం ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. రోడ్డుపై గోతులు పడి కంకర తేలి అస్తవ్యస్తంగా మారిన చోట తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి వాహనదారులకు కొంతైనా ఊరట కలిగించే చర్యలు తీసుకునే పరిస్థితి కూడా లేకుండా పోయింది. గూడూరు–కేసముద్రం పట్టణాల మధ్య ఉన్న ఆర్అండ్‌బి రహదారి మార్గమధ్యంలోని వడ్డెరగూడెం–బొల్లెపెల్లి గ్రామాల మధ్య పలు చోట్ల ధ్వంసమై అధ్వాన్నంగా మారింది. జిసిసి పెట్రోల్ బంక్ సమీపంలో పలు చోట్ల బిటి మొత్తం లేచిపోయి కంకర తేలి గోతులుగా మారిపోయింది. పెట్రోల్ బంక్ ముందైతే మరీ అధ్వాన్నంగా మారింది. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ రోడ్డు ఇక్కడ ఇలా ఉండడం వల్ల వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ద్విచక్రవాహనదారులైతే నరకం చూస్తున్నారు. కార్లు, జీపులు ఇతర వాహనాలు ఎదురెదురుగా వస్తే ఇక్కడ ఒకే సారి వెళ్లాలంటే సర్కస్ ఫీట్స్ చేయాల్సిందే. ఐదేళ్ల క్రితం బిటి రోడ్డు పనులు జరిగినప్పటికీ కొద్ది రోజులే ఇక్కడ రోడ్డు ధ్వంసమైంది. ఆ తర్వాత కూడా ఇదే పరిస్థితి ఉండడంతో పోలీసులు మొరం పోయించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాల్సి వచ్చింది. అది కూడా మళ్లీ కొద్దిరోజులకే ధ్వంసం కాగా అప్పట్లో కూడా 'వార్త' ప్రచురించిన కథనాలకు స్పందించిన అధికారులు బిటి వేసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఆ పనులు కూడా తుతుమంత్రంగా చేయించడంతో కొద్ది రోజులకే రోడ్డు గోతుల మయంగా మారి ఆధ్వాన్నంగా తయారైంది. ఆరు మాసాలుగా క్రమంగా రోడ్డు ఈ ప్రాంతంలో ధ్వంసమవుతూ వస్తున్నా, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా ఈ సమస్య పరిష్కారం దిశగా ఆర్అండ్‌బి అధికారులు ధృష్టి సారించిన పరిస్థితి లేదు. జిసిసి పెట్రోల్ బంక్ ప్రాంతంలో రోడ్డు ధ్వంసం అవుతున్న పలు చోట్ల ఈ పరిస్థితి పునరావృతం కాకుండా సరైన రీతిలో బిటి వేయించాల్సిన అవసరం ఉందని మండల వాసులు అభిప్రాయపడుతున్నారు. మరమ్మతులు చేయించడం...మళ్లీ కొద్ది రోజులకే అది యదాతథస్థితికి చేరడం...ఇలా కొన్ని సంవత్సరాలుగా రోటీన్ జరుగుతున్నదని, పని చేయించేవాళ్ల జేబులు నిండుతున్నాయి తప్ప రోడ్డు నాణ్యతగా ఉండడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ధ్వంసమైన రోడ్డును వెంటనే పునరుద్దరించి వాహనదారులు ఇబ్బందులను తొలిగించే దిశగా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు చేట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## బైక్‌ను ఢీకొట్టిన అడవి పంది..

### ఇద్దరికి తీవ్ర గాయాలు

*కొత్తగూడ మార్చి 04 ప్రభాతవార్త :*

మండలంలో ఘోర ప్రమాదం జరిగింది.వెళ్తున్న బైక్‌ను అడవి పంది ఢీ



కొట్టడంతో ఇద్దరు యువకులు తీవ్ర గాయాలు .బత్తులపల్లి గోపాలపురం వెళుతుంటే మంగళవారం రాత్రి ఈ ప్రమాదం జరిగింది . కోనపురం గ్రామానికి చెందిన సుతారి సాయి చరణ్, బత్తులపల్లికి చెందిన రుషి అనే ఇద్దరు యువకులు బైక్‌పై బత్తులపల్లి నుండి గోపాలపురం వెళ్తుండగా, అకస్మాత్తుగా అడవి పంది అడ్డుగా వచ్చి బైక్‌ను ఢీ కొట్టింది.ప్రమాద తీవ్రతకు బైక్‌పై ఉన్న ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే 108 వాహనం ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ప్రాథమిక చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.108 సిబ్బంది పైలెట్ గోవర్ధన్. ఈ ఎం టీ రాంబాబును గ్రామస్తుల అభినందించారు.

## 4,5,6లలో కొమ్మలమ్మ జాతర

*కొత్తగూడ మార్చి 04 ప్రభాతవార్త :*

మండలం లోని ఎంచగూడెం గ్రామంలో ఆదివాసి వాసం వంశీల కొమ్మలమ్మ జాతర అత్యంత వైభవంగా జరుపుకుంటారు. ఈ నెల 4,5,6 మూడు రోజులపాటు జరిగే జాతరకు వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకుంటారు.ఇందులో భాగంగా బుధవారం గోపాలపురం నుండి ఎంచుగూడెం కు కొమ్మలమ్మ దేవతకు బెడం మీద సమర్పించుటకు ఎదురేట మరియు పసుపు కుంకుమలు తరలించిన తలపతి వాసం వీరస్వామి మరియు వాసం శ్రీనివాస్ లు తీసుకువెళ్లారు.

## మిత్రుడి కుటుంబానికి ఆసరా

*కొత్తగూడ, మార్చి 4, ప్రభాత వార్త*



మండలంలోని ఓటాయికి చెందిన చిలకమారి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందగా ఆయన చిన్ననాటి స్నేహితులు(1988 89 ఎస్ ఎస్ సి బ్యాచ్) ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా తమ వంతుగా కుటుంబ సభ్యులకు రూ. 25 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పబ్బ శ్రీనివాస్, రవీంద్రచారి, కల్తీ శ్రీనివాస్, శ్యామసుందర్ రెడ్డి, మాదాసి వెంకటేశ్వర్లు, ముదురు నర్సింహాస్వామి, భైరబోయిన చందర్, మిత్ర బృందం స్థానిక సర్పంచ్ గట్టిరాములు, మండల రాంచందర్,చింత అనిల్, వాల్లేపు రమేష్ గ్రామ పెద్దల సమక్షంలో ఇవ్వడం జరిగిందన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి రూరల్, మార్చి 04, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మార్చి ఆరవ తేదీ నుండి చేపట్టనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ప్రజాపాలన... ప్రగతి ప్రణాళికలు కార్యాచరణ అమలుపై రెవెన్యూ, పంచాయతీరాజ్, ప్రణాళిక, ఇరిగేషన్, వ్యవసాయం, ఉద్యానవన, విద్య, వైద్య, సంక్షేమ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడం, సేవలను సమర్థవంతంగా అందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై విపులంగా దిశానిర్దేశం చేశారు. అంగన్వాడీ కేంద్రాల సదుపాయాలపై మండలాల వారీ నివేదికలు, అద్దె భవనాల్లో నడుస్తున్న అంగన్వాడీ కేంద్రాల వివరాలు, మరమ్మత్తులు, విద్యుత్ మరియు మంచినీటి సమస్యలపై మండలాల వారీగా నివేదికలు సమర్పించాలని డిడబ్ల్యుఓను ఆదేశించారు. మహిళా సంఘాల బలోపేతానికి 60 రోజుల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల పూర్తిమహిళా సంఘాల్లో నమోదు కాని సభ్యులను నమోదు చేయాలని డిఆర్డిఓకు సూచించారు. గ్రామపంచాయతీ, విలేజ్ ఆర్గనైజేషన్ స్థాయిలో ఇందిరా మహిళా శక్తి భవనాలను 60 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. బ్యాంకర్లను సమన్వయం చేస్తూ రుణమేళాలను నిర్వహించాలని సూచించారు. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు యూత్ వీక్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా స్థాయి టెలికమ్యూనికేషన్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈఆఫీస్ ద్వారా మాత్రమే ఫైళ్ల స్వీకరణ ఉంటుందని, ఇక నుంచి అన్ని ఫైళ్లు ఈఆఫీస్ ద్వారానే పంపాలని, నేరుగా పంపిన ఫైళ్లను తిరస్కరిస్తామని స్పష్టం చేశారు. ప్రత్యేక అధికారులు సంక్షేమ గృహాలను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని తెలిపారు. టాస్క్ ద్వారా యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ప్రణాళిక అధికారి ఈ కార్యక్రమానికి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. మున్సిపాలిటీలు, పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. డ్రగ్స్ నివారణ, పిల్లల రక్షణ, భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితా గ్రామసభల్లో చదివి వినిపించాలని, ఇందుకొరకురేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం, రూ.500 లకే గ్యాస్, షాది ముబారక్, కళ్యాణలక్ష్మి ్మ, రైతు రుణమాఫీ తదితర పథకాల లబ్ధిదారుల వివరాలను సేకరించి గ్రామసభల్లో చదివి వినిపించాలని సూచించారు. గ్రామసభల్లో లబ్ధిదారులకు అందిన ప్రయోజనాలను వివరించాలని ఆదేశించారు. భూ సేకరణ, అటవీ అనుమతులపై వేగవంతమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మన ఊరు - మనబడి పెండింగ్ బిల్లులపై నివేదిక సమర్పించాలని డిఈఓను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన గురువారంమండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ సిబ్బందికి ప్రజాపాలన ప్రగతి కార్యాచరణలో చేపట్టనున్న కార్యక్రమాలపై వివరించాలని సూచించారు. జరిగిన కార్యక్రమాలపై ప్రతిరోజు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. రైతులకు నానో యూరియా వినియోగం, పంట మార్పిడి విధానం, యూరియా యాప్ వినియోగం తదితర అంశాలపై ఉత్తమ రైతులతో అవగహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అటవీ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ బాలకృష్ణ, అన్ని శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 4 ప్రభాతవార్త :**




విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సమ్మయ్య నిర్వహించిన ఏడురోజుల ప్రత్యేక శిబిరం బుధవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి కేయూ క్యాంపస్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మమత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థి దశలో సమాజ సేవకు అలవాటు పడితే భవిష్యత్తులో బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు. గ్రామస్థాయి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం ద్వారా నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ శిబిరం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిశుభ్రత, ఆరోగ్య శిబిరం, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో 50మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సదస్సుకు డాక్టర్ జితేందర్

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 4 ప్రభాతవార్త :**



యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ భౌతికశాస్త్ర విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్, ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.ఎల్.జితేందర్ చెన్నైలో జరిగే మూడు రోజుల అంతర్జాతీయ సదస్సుకు ఆహ్వానం అందినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి బుధవారం తెలిపారు. ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల కోసం ఇండస్ట్రియల్ ఇంటర్న్షిప్కోసం డాక్టర్ జితేందర్ ప్రయత్నం చేస్తానని తెలియజేశారు.

# విద్యార్థులు చదువుతోపాటు నైతిక విలువలు అలవర్చుకోవాలి

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 4 ప్రభాతవార్త :**



దేశాన్ని ప్రేమించడం అంటే కేవలం మాటల్లో కాదు, పనుల ద్వారా నిరూపించాలని ఆచార్య కే.ప్రతాప్రెడ్డి అన్నారు. కేయూ కామర్స్ కళాశాల సెమినార్ హాల్లో భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు ఆధ్వర్యంలో నిర్వహించిన వందేమాతరం 150సంవత్సరాల వందేమాతర గీత సంబరాలు" కార్యక్రమం శాఖ అధ్యక్షులు డా.డి.సుధీర్కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైస్ ఛాన్సలర్ బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ వందేమాతరం గీతాన్ని మాత్రమే కాకుండా, మనదేశ గౌరవాన్ని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, జాతీయస్ఫూర్తిని స్మరించుకునే వేడుక ఇదని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు చదువులోనే కాకుండా నైతిక విలువల్లోనూ ముందుండాలని, క్రమశిక్షణ, కష్టపడే స్వభావం, దేశసేవభావం విజయానికి మూలసూత్రాలని సూచించారు. ఈ సందర్భంగా వందేమాతర గీతసంబరాల భాగంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖన పోటీల్లో విజేతలైన వరంగల్ నగరంలోని 30పాఠశాలల విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసినట్లు కార్యదర్శి కె.సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఫైనాన్స్ కార్యదర్శి బి.వెంకట్ రెడ్డి, రాష్ట్రఉపాధ్యక్షుడు సతీష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ పదవీకాలం పొడగింపు

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 4 ప్రభాతవార్త :**



సుబేదారి, హన్మకొండ, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ ప్రిన్సిపాల్గా రసాయన శాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య ఎస్. జ్యోతి పదవి కాలాన్ని మరొక సంవత్సర కాలానికి పొడిగిస్తూ, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారీచేశారు. ఆచార్య జ్యోతి ఈమేరకు ఉత్తర్వులు అందుకున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య జ్యోతిని అభినందించారు.

# కొమ్మాల జాతరలో 54 అడుగుల హైడ్రాలిక్ ప్రభ బండి సంచలనం

**గీసుగొండ ప్రభాతవార్త.**



వరంగల్ జిల్లా ఆధ్యాత్మిక క్షేత్రం కొమ్మాలగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి దేవస్థానం లో జరుగుతున్న జాతరలో ఈ ఏడాది సాంకేతిక అద్భుతం వెలుగొందింది. అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి సారథ్యంలో రూపొందించిన 54 అడుగుల హైడ్రాలిక్ ప్రభ బండి భక్తులను మంత్రముగ్ధులను చేసింది. భక్తి వైభవాన్ని ఆధునిక సాంకేతికతతో మేళవించిన ఈ మహా నిర్మాణం జాతరలో విశేష ఆకర్షణగా నిలిచి చారిత్రాత్మక విజయాన్ని అందుకుంది. హైడ్రాలిక్ టెక్నాలజీతో ఎత్తుకు ఎగసి, వెలుగుల కాంతుల్లో మెరిసిన ప్రభ బండి జాతర చరిత్రలో ప్రత్యేక మైలురాయిగా నిలిచింది. ఈ వేడుకకు కొండా మురళీధర్ రావు, కొండా సుష్మిత పటేల్ హాజరై కార్యక్రమానికి మరింత గౌరవాన్ని చేకూర్చారు. అద్భుత సమన్వయంతో అల్లం స్వప్ష దేవి బాలకిషోర్ రెడ్డి, వీరగోని రాజ్ కుమార్, రడం భరత్, అల్లం మ్రరెడ్డి ఈ మహా వేడుకను ఘనంగా నిర్వహించారు. మనుగొండ సర్పంచ్ పేర్ల శ్రవణ్, కొమ్మాల సర్పంచ్ కన్నెబోయిన యమునా ప్రవీణ్, సూర్య తండా సర్పంచ్ బానోతు రాఘవేంద్ర, దశ్రు తండా సర్పంచ్ అమృత బిక్షపతి, ఆధునిక ప్రభ బండికి కృషి చేసిన బానోతు శ్రీనివాస్, ఈవెంట్ ఆర్గనైజర్ గుప్తతో పాటు మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# డాక్టర్ రాజ్కుమార్కు భారత గౌరవ ఉగాది పురస్కారం

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 4 ప్రభాతవార్త :**



కాకతీయ యూనివర్సిటీ హిస్టరీ టూరిజం డిపార్ట్మెంట్ విభాగాధిపతి డాక్టర్ రాజకుమార్ చిలువేరుకు భారతగౌరవ ఉగాది జీవిత సాఫల్య పురస్కారాన్ని ప్రకటించినట్లు గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.కృష్ణమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ రాజకుమార్ విద్యారంగానికి సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేశామని తెలిపారు. ఈనెల 14న హైదరాబాదులో ఈ అవార్డును అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చిలువేరు రాజ్కుమార్ ను పలువురు అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

# ఈనెల 6న వికసిత్భారత్ యూత్ పార్లమెంట్ జిల్లాస్థాయి పోటీలు

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 4 ప్రభాతవార్త :**

వరంగల్ జిల్లా వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2026 జిల్లాస్థాయి పోటీలు వరంగల్, లాల్ బహదూర్ కాలేజీలో ఫిబ్రవరి 6వ తేది (శుక్రవారం) నిర్వహిస్తునట్టు, విశ్వవిద్యాలయ జాతీయ సేవాపథకం కో-ఆర్డినేటర్ ఆచార్య ఈసంనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబందించిన గోడపత్రికను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంతో కలిసి అవిష్కరించినట్టు ఈ కార్యక్రమంలో ఆచార్య ఎస్.జ్యోతి, ఆచార్య వై.వెంకయ్య, లాల్ బహదూర్ కాలేజీ జాతీయ సేవాపథకం ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎ.రఘువేందర్ రెడ్డి, ఎచ్.రాజేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయస్వామి ఆలయానికి భూమి పూజ గొల్లపల్లి సర్పంచ్ నేతుల చంద్రమోహన్

**భీమదేవరపల్లి: మార్చి 4 (ప్రభాతవార్త)**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గొల్లపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ నేతుల మోహన్ ఆంజనేయస్వామి ఆలయానికి బుధవారం భూమి పూజ చేశారు. సర్పంచ్ చంద్రమోహన్ మాట్లాడుతూ గొల్లపల్లి గ్రామ ప్రజల చిరకాల కోరిక మేరకు గ్రామానికి ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి భూమి విరాళంగా ఇచ్చిన దాతలు హెల్ది రాజయ్య ,బొందయ్య సర్పంచి కోరిక మేరకు భూమి విరాళం ఇవ్వడంతో పూజ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉసకోయిల ప్రకాష్, ముల్కనూర్ ఎస్సై రాజు, వంగర ఎస్ఐ దివ్య, సుహాసిని, వీరభద్ర నగర్ సర్పంచ్ కొర్ర గోపాల్ నాయక్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

**కాజీపేట్ మార్చి04(ప్రభాత వార్త)**



ఉదయం 8 గంటలకు రైల్వే స్టేషన్ ముందు క్రింద పడి పోయి ఉండగా108 అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం ఎంజీఎం తీసుకెళ్లి చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మరణించినాడు ఇట్టి వ్యక్తి వివరాలు ఎవరికైనా తెలిసిన ట్లయితే కాజీపేట పిఎస్ నందు సంప్రదించగలరు లేదా సమాచారం ఇవ్వగలరు.

## దోమల నివారణకు ఫాగింగ్ సర్పంచ్ నీరజ శ్రీనివాస్ గౌడ్

**ఆత్మకూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 4**

గ్రామంలో దోమలను నివారించేందుకు ఫకింగ్ చేయడం ఎంత ముఖ్యమని సర్పంచ్ నీరజ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని నీరుకుల్లా గ్రామంలో దోమల నివారణ కోసం ఫాగింగ్ మిషన్ గ్రామ సర్పంచ్ స్థానిక ప్రజా ప్రతినిధులతో నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు దోమల వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని రోగాల బారిన పడుతున్నారని తెలుసుకొని ఫాగింగ్ మిషన్ తెప్పించినట్లు తెలిపారు. ఈ మిషన్ ఔషధాన్ని పొగ రూపంలో పిచికారి చేసి దోమలను నశింప చేస్తుందని తెలిపారు. మలేరియా డెంగు వంటి వ్యాధులను నివారించడానికి ఫాగింగ్ ఎంతోఉపయోగకరమని తెలిపారు.

## ఘనంగా హోలీ వేడుకలు

**నూతనకల్.. మార్చి 04, ప్రభాతవార్త: .**



.మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో హోలీ పండుగ వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు.యువతి యువకులు,మహిళలు, చిన్నారులు,చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ జరుపుకున్న హోలీ సంబరాలు అంబరాన్నంటాయి.ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సవాల నడుమ గడిపారు. ఈ కార్యక్రమంలో బక్కహేమ్లతండా సర్పంచ్ గుగులోత్ కృష్ణా నాయక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పవిత్ర రంజాన్ మాసం

**( పరకాల ప్రభాతవార్త**



)అత్యంత పవిత్ర మాసం రంజాన్ మాసం. దివ్య ఖురాన్ మానవాళికి అవతరించిందని ముస్లింలు ఆచరిస్తున్నారు. ముస్లిం క్యాలెండర్ ప్రకారం రంజాన్ మాసం 29 నుంచి 30 ఉంటుంది. అర్హులైన వారందరూ రోజా (ఉపవాసం), ఐదుసార్లు నమాజ్, ఖురాన్ పఠనం చేయాలి. రాత్రి ఇష నమాజ్ అనంతరం తరావీయ్ నమాజ్ చేయాలి, ఇందులో తరావీయ్ నమాజ్ లో ఖురాన్ లోని సురాలతో నమాజ్ కొనసాగడం విశేషం. రంజాన్ నెలలో వచ్చే షబ్ ఎ ఖదర్ జాగరణ రాత్రి నాటికి తరావీయ్ నమాజ్ లతో ఖురాన్ పూర్తి అవుతుంది. ఆ జాగరణ రాత్రి నమాజ్ కు పిలుపునిచ్చే మోజన్, నమాజ్ చేయించిన హాఫిజ్ లను ఘనంగా సన్మానిస్తారు. రంజాన్ ఉపవాస దీక్షలు కొనసాగే నెల రోజులు తరావీతో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేయడం నిబంధన. అలాగే రంజాన్ నెలలో పాపాలను కాల్చేయడం ఉద్దేశ్యం ఉపవాస దీక్షలను అల్లాహ్ దైవదూత ప్రవక్త మహ్మద్ కు అప్పగించారని ముస్లింలు అంటున్నారు. తెల్లవారుజామున సహరితో ప్రారంభమయ్యే ఉపవాస దీక్ష సాయంత్రం ఇఫ్తార్ తో విరమిస్తారు. రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు ఫిత్రా చెల్లించాలని నిబంధన.అది కూడా రంజాన్ పండుగ నమాజ్ కంటే ముందుగానే నిరుపేద బంధువులకు, నిరుపేదలకు, అనాథ శరణాలయాలకు, మదర్సాలకు అందించాలనే నిబంధన. వారు కూడా ఆనందోత్సహాల మధ్య నిర్వహించుకోగలుగుతారని. అలాగే ధనవంతులైనట్లయితే ఐటి లాగా ఖిజకాత్‌ఖి ఇవ్వాల్సి ఉంటుంది. ఆస్తుల విలువ లెక్కించి టాక్స్ చెల్లించినట్లుగా పంపిణీ చేయాలని నిబంధన. నిరుపేదలు, ధనికులు అనే భేదాలు లేకుండా ఆనందోత్సవాల పండుగ.

### దానధర్మాలకు పవిత్ర మాసం రంజాన్

### ..జమా మసీద్ వక్ బోర్డు కమిటీ అధ్యక్షుడు మహ్మద్ గౌసోద్దిన్

దాన ధర్మాలకు పవిత్రమాసం రంజాన్ పండుగ అని పరకాల జమా మసీద్ వక్ బోర్డు కమిటీ అధ్యక్షుడు మహ్మద్ గౌసోద్దిన్ అన్నారు. భక్తి, విశ్వాసాలకు కఠిన ఉపవాస దీక్షలకు నెలవైన ఈ పండుగ ముస్లింలలో అంచెలంచెల భక్తి భావాన్ని, ఆత్మ విశ్వాసాన్ని నింపుతుందన్నారు. జక్కత్, పిత్రు వంటి దానధర్మాలకు ప్రతీకగా భావించే ముస్లింలు రంజాన్ నెల మాసం ఉపవాస దీక్షలతో ప్రత్యేక ప్రార్థనలతో గడుపుతారన్నారు. ఉపవాసాలు ముగిసిన తరువాత షవ్వాల్, చంద్రదర్శనం అనంతరం రంజాన్ పండుగను జరుపుకుంటారన్నారు. ఆకాశాన నెలవంక కనబడగానే నెల రోజుల ఉపవాస దీక్ష ముగించడం జరుగుతుందన్నారు. పేద ముస్లిం మొదలుకొని ధనిక ముస్లింల వరకు కుడా ఈ నెల రోజుల్లో తమకు ఉన్న దాంట్లో దాన ధర్మాలు చేయడం జరుగుతుందన్నారు. ఇస్లాంమత ఆచారానికి సైన్స్‌కు చాలా దగ్గరి సంబంధాలు ఉన్నాయని అన్నారు. హలాల్ తినే ఏ మాంసానికైన మేక అయిన కోడి అయిన హలాల్ చేయడం ద్వారా దాని శరీరంలోని చెడు రక్తం పూర్తిగా పోయి మాంసం మాత్రమే మిగులుతుందని దీని ద్వారా మన దేహానికి ఎలాంటి హాని జరగదని అన్నారు.

## అంగన్వాడి సెంటర్‌ను తనిఖీ చేసిన ఉపసర్పంచ్ ప్రేమ్ చందు

**ఆత్మకూరు ప్రభాత వార్త ఫిబ్రవరి 4**



మండలం నీరుకుళ్ళ గ్రామలో అంగన్వాడి కేంద్రాన్ని ఉపసర్పంచ్ ప్రేమ్ చందు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, హాజరు పట్టికలు, భోజన నాణ్యత, పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు.పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు సక్రమంగా అందాలనే ఉద్దేశంతో తనిఖీ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అంగన్వాడి కార్యకర్తలకు పలు సూచనలు చేస్తూ, చిన్నారుల ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో నిరక్ష ్యర్లి ఉండకూడదని సూచించారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హోలీ వేడుకలు



**మార్చి 04, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రం నందు హోలీ వేడుకలను పార్టీ శ్రేణులు బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గం కోఆర్డినేటర్ పులి రజనీకాంత్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా హోలీ సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా పులి రజనీకాంత్ మాట్లాడుతూ హోలీ రంగులు అందరి జీవితాన్ని ఆనందమయం చేయాలని ఆకాంక్షి ంచారు. ఈ హోలీ వేడుకల్లో ఇమ్మడి రాజు, పున్నం చందర్, రామ్మూర్తి, రఘుపతి రెడ్డి, దామోదర్ రెడ్డి, ఎస్. రవీందర్ రావు, రఘు, సాగర్, సొరం బాబు, గౌస్ ఖాన్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గండ్ర శ్రీకారం

**శాయంపేట, మార్చి 4 (ప్రభాతవార్త):**



శాయంపేట మండల పరిధిలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బుధవారం శంకుస్థాపన చేశారు. సీసీ రోడ్లు, వీవో మహిళా సమాఖ్య భవనాలు, ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను ప్రారంభిస్తూ శంకుస్థాపన పలకలను ఆవిష్కరించారు.గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష ్యమని ఎమ్మెల్యే తెలిపారు. రహదారుల మెరుగుదలతో ప్రజలకు సౌకర్యం పెరుగుతుందని, మహిళా సంఘాల బలోపేతానికి వీవో భవనాలు దోహదపడతాయని, విద్యార్థుల భద్రత కోసం పాఠశాల ప్రహరీ గోడలు అవసరమని పేర్కొన్నారు. పనులను నాణ్యతతో, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో ఆర్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో పణీ చంద్ర,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి,పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి,చల్లా చక్రపాణి, చింతల రవిపాల్,రేణికుంట్ల సదయ్య,చిట్టి రెడ్డి రాజిరెడ్డి, సర్పంచ్ కుంకుడి శివాజీ, వరదరాజు, మారపల్లి రాజేందర్,మహిళా సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ మంత్రిని, ఎండిని కలిసిన ఆర్టీసీ బీసీ సంఘం నాయకులు

**మార్చ్ 04, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:బుధవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. నిరంజన్ నాయకత్వంలో హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని మరియు ఆర్టీసీ వైస్ చైర్మన్ !! మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి లను కలిసి ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నకు గుర్తింపునివ్వాలనీ డిపో , డివిజన్, రీజియన్, తార్నాక హాస్పిటల్ లో, మరియు హెడ్ ఆఫీస్, వివిధ స్థాయిలో జాయింట్ మీటింగ్ (ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఇచ్చిన మాదిరిగా) సర్క్యులర్ జారీ చేయాలని అదేవిదంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న ఎంజీబీఎస్ లో కాకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జరుపుతున్నట్టుగానే ఆర్టీసీ కళా భవనంలో జరిగే విధంగా తగు ఆదేశాలు ఇవ్వాలని ఒక మెమోరండం ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగింది అని ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి నిరంజన్ స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘానికి గుర్తింపు సంఘం గా ప్రకటిస్తామని అందుకు ఆర్టీసీ ఉన్నంత అధికారులకు ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

